

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 27, జనవరి 2024




# ప్రజాసేవకులుగా ప్రజాసంక్షేమమే లక్ష్యం

- ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న దేశ సంస్కృతి
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

5 లో..



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రజా సేవకులుగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న మన ప్రయాణం ఫలప్రదం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకాంక్షించారు. గురువారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకులను కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. దాదాపు రెండు వందల సంవత్సరాల బ్రిటీష్ పాలన అనంతరం 1950 దశకంలోనే భారతదేశమునకు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు.

## గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం

- భిన్నత్వంలో ఏకత్వం సాధించుకునేందుకే రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం
- లౌకిక వ్యవస్థను కాలరీస్తున్న మోడీ సర్కారుపై ఉద్యమించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 75వ గణతంత్ర్య వేడుకలు



2 లో..

## బొగ్గు ఉత్పత్తిలో 130 యేళ్ళుగా సేవలందిస్తున్న సింగరేణి

- 7 మిలియన్ టన్నుల ఉత్పత్తే లక్ష్యం
- లక్ష్యాలను అధిగమిస్తే రూ.36 వేల కోట్లు టర్నోవర్
- వచ్చే ఏడాదిలో 4 కొత్తగనుల ఏర్పాటుకు సన్నాహాలు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సి అండ్ ఎండి బలరాం

2 లో..





12 లో..

## పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు









# గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అర్ధవంతం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించుకునేందుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. 75వ ఘనతంత దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆటో, భవన నిర్మాణ, హమాలీ అడ్డాలు, కార్మిక వాడలు, బస్తీలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజా స్వామిక గణతంత్ర దేశంగా అవతరించిన భారత దేశాన్ని పరిరక్షించుకోవడంతోపాటు మన గనతంత్ర రాజ్యాన్ని కాపాడుకునే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఈ రాజ్యాంగాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కి కులాల మధ్య చిచ్చు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలను రోజురోజుకు దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కృషి వల్లే ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వానికి ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని, దేశం ఏటేటా అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా కృషి చేయాల్సిన పాలకులు అందుకు భిన్నంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధంచి దశాబ్దాలు గడుస్తున్నా ఆ స్వాతంత్ర్య ఫలాలు పేదల దరి చేరలేదన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, స్వాతంత్ర్య భారతంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడటానికి పాలకుల ప్రజావ్యతిరేక విధానాలే కారణమన్నారు. ఈ పరిస్థితులను అదిగమించేందుకు ప్రజలు చైత్యవంతులై దేశాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్ కె. ఫహీమ్, కె.రత్నకుమారి, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో 130 యేళ్ళుగా సేవలందిస్తున్న సింగరేణి





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – బొగ్గు ఉత్పత్తి సంస్థగా గత 130 యేళ్ళుగా బొగ్గు రంగంలో సింగరేణి సంస్థ విశేష సేవలందిస్తుందని దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలన్నింటిలో గల థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సింగరేణి సంస్థ నుండే బొగ్గు సరఫరా చేయడం జరుగుతుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం పేర్కొన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. తొలుత సంస్త ఎస్అండ్‌పిసి సిబ్బంది, పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అలాగే గ్రౌండ్‌లో జాతీయ పతాకంతో పాటు సింగరేణి సంస్త జెండాను కూడా ఆవిష్కరించారు. తొలుత సింగరేణియులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్త అందిస్తున్న బొగ్గు నిల్వలను ఉపయోగించుకొని దేశవ్యాప్తంగా 20 పెద్ద థర్మాల్ విద్యుత్ కేంద్రాల్లో లక్షలాది మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. తద్వారా దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు. స్పాంజి ఐరన్; సిమెంట్, ఎరువులు, మందులు, సిరమిక్స్ వంటి 2 వేల పరిశ్రమలకు సంస్త బొగ్గు సరఫరా చేస్తుందన్నారు. తాను చైర్మన్ హోదాలో ఉన్నప్పటికి చిన్నతనంలో కాయకష్టం చేసి ఉన్నత చదువులు చదువుకున్నానని సంస్తలో పనిచేసే కార్మికవర్గం కూడా కష్టపడుతూ సంస్త అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. తాను ఏ హోదాలో ఉన్న సింగరేణియులు తమ కుటుంబపెద్దగానే భావించుకోవాలని సింగరేణియులకు ఏమి కావాలో అది చేస్తానని హామీనిచ్చారు. బొగ్గు ఉత్పత్తి బాధ్యతపై ప్రతిఒక్కరు దృష్టి సారించాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి అలసత్యం ఉన్న నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. బొగ్గు ఉత్పత్తి సమయంలో రక్షణ చర్యలు పాటించాలని అందుకోసం ప్రత్యేకచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పనిప్రాంతాల్లో వెంటిలేషన్ సౌకర్యం పెంచడంతో పాటు అవసరం ఉన్న చోట మ్యాన్ రైడింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కంపెనీ ఆస్తులపై ఎవరు కన్నేసిన అలాంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగాలతో పాటు నిరుద్యోగులైన కార్మికుల పిల్లలకు ప్రాజెక్టు ప్రభావిత ప్రాంత ప్రజల పిల్లలకు ఉచితంగా అనేక రకాల ఉపాది అవకాశం ఉన్న శిక్షణలను అందిస్తుందన్నారు. సంస్థ లాభాల్లో ఉన్నందున సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందన్నారు. బొగ్గు పరిశ్రమల్లో కోలిండియా సింగరేణి సంస్తలు ఇప్పటి వరకు అధిపత్యంగా ఉండేదని ఇప్పుడు ఆ పరిస్తితి లేదని వ్యాఖ్యనించారు. బొగ్గు అవసరాలు విపరీతంగా పెరిగిపోయాయని సదరు రెండు సంస్తలపైనే ఆధారపడితే సరిపోదని కొన్ని బొగ్గు బ్లాకులను ప్రైవేట్ వారికి కూడా అప్పగించడం వలన విదేశి బొగ్గు దిగుమతిని తగ్గించుకోవచ్చునని కేంద్రం యోచిస్తుందన్నారు. కొత్తగా అమలులోకి వచ్చిన విధానం వలన ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు బ్లాకులను వేలంపాటలో పెట్టి ప్రైవేట్ లేదా ప్రభుత్వ కంపెనీలకు అమ్మడం జరుగుతుందన్నారు. మరో రెండేళ్లలో సదరు బొగ్గు బ్లాకుల నుండి ఉత్పత్తి అయ్యే బొగ్గు మార్కెట్‌లోకి చేరి సింగరేణి వంటి సంస్తకు పోటీగా నిలిచే అవకాశం లేకపోలేదన్నారు. సింగరేణి కార్మికవర్గం వద్ద నైపుణ్యానికి కొదవ లేదని కష్టపడే మనస్థత్వం ఉందని అందుకే సంస్త రెండు సార్లు బిఎఫ్ఐఎఫ్ఆర్‌లోకి వెళ్లిన తిరిగి లాభాల్లోకి తీసుకురాగాలిగమన్నారు. ప్రస్తుతం కూడా కార్మికవర్గం అదేస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంస్తపై సమీక్షిస్తూ అవసరాలకు తగినంతగా బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 7 మిలియన్ టన్నులు ఉత్పత్తి లక్ష్యం కాగా మిగిలిన 2 నెలల కాలంలో మరో 150 లక్షల టన్నులు ఉత్పత్తి సాధించాల్సిన అవసరం ఉందని అందుకు యావత్ సింగరేణిలోని గనుల నుండి రోజుకు 2.27 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాల్సిన అవసరముందన్నారు. ఈ ఏడాది 7 మిలియన్ టన్నులు ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణా చేయగలిగితే సంస్తకు తన చరిత్రలోనే అత్యధికంగా రూ.3 వేల కోట్లు లాభాలు రావడంతో పాటు రూ.36 వేల కోట్ల టర్నోవర్ సాధించే అవకాశముందన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షింపచేశాయి అలాగే ఉత్తమ సింగరేణియులుగా ఎంపికైన కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సంస్త డైరెక్టర్లు ఉన్నతాధికారులు, అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

**– కొత్తగూడెం ఏరియాలో....**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిఎం షాలెంరాజు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా జాతీయపతాకంతో పాటు సింగరేణి జెండాను కూడా ఆవిష్కరించారు. అలాగే పలు పాఠశాలల విద్యార్థులు, ఎస్అండ్‌పిసి సిబ్బంది ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ గనుల నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను, వారి కుటుంబసభ్యులను సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి, ఎస్ఓటు జిఎం జివి కోట్టి రెడ్డి, ఇంజనీర్ దుర్గప్రసాద్, ఏజెంట్ బి.రవీందర్, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, డివైఎస్ఈ అచ్యుతరామయ్య, పద్మవతి గని మేనేజర్ శ్రీనివాస్, మురళి, సెక్యూరిటి ఆఫీసర్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాదం ఆధ్వర్యంలో నూతన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు రామనాథ మాట్లాడుతూ పార్టీని కార్యకర్తలు మరింత ముందుకు సాగేందుకు నూతన కార్యలయం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడే నేత, మృదుస్వభావి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఏర్పడ్డది నాయకుల ప్రభుత్వం కాదని ప్రజా ప్రభుత్వమని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు కాంగ్రెస్ పార్టీ కాలంలోనే మారాయన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బూత్ స్థాయిలో కష్టపడి పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకు వచ్చారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కు ఉత్తమ అవార్డు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – 75వ గణతంత్రదినోత్సవ సందర్భంగా టేకులపల్లి ఎంపీడీవో వీరబాబు కు ఉత్తమ అవార్డు జిల్లా కలెక్టర్ అందజేసినట్లు శుక్రవారం తెలిపారు. టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీలో అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి ఉత్తమ అవార్డు ఎంపీడీవో సాధించడంతో మండల ప్రజాపరిషత్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అభినందనలు తెలిపారు.

## లంబాడి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా అశోక్



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్): లంబాడి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మాలోత్ అశోక్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. అశోక్ మాట్లాడుతూ లంబాడి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్ పతి నాయక్ నియమించినట్లు తెలిపారు. జాతి ఐక్యత కోసం, అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తారని అన్నారు, తను నియమించిన సంక్షేమ సంఘం కార్యవర్గానికి అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు.

## పలువురికి ఉత్తమ సేవా అవార్డులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డులకు ఎంపికయ్యారు. తహశీల్దార్ కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న ప్రజ్వల్ ( అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కలెక్టరేట్లో అత్యుత్తమ విధులు నిర్వహణ) కు, మండలంలో అటవీ ప్లాంటేషన్ అభివృద్ధి చేసినందుకు అన్నపరెడ్డిపల్లి బీట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు లు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కొత్తగూడెంలో కలెక్టర్ ప్రియాంక అలా, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, కోరం కనకయ్య చేతుల మీదుగా శుక్రవారం ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను తీసుకున్నారు. మండల కేంద్రంలోని ఎస్టి హాస్టల్ వార్డెన్ వీరన్న( ఉత్తమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ) గా ఎంపికైనందుకు భద్రాచలంలోని ఐటిడిఏ పిఓ ప్రతిక్ జైన్ చేతులు మీదగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవా అవార్డులకు ఎంపికైన అధికారులను ఆయా కార్యాలయాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఇల్లందు ఏరియాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఇల్లందు ఏరియాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా లోని గనులు విభాగాలలో జాతీయ జెండాను ఆయా విభాగాల ఆధిపతులు ఆవిష్కరించారు. జియం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జియం కార్యాలయంలో జి.ఎం.జాన్ ఆనంద్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. తదుపరి 24 ఏరియా లోని రన్స్ గోల్స్ స్టేడియం నందు ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాన్ ఆనంద్ జనరల్ మేనేజర్ ఇల్లందు ఏరియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సెక్యూరిటి విభాగం, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్,ఎన్.సి.సి విద్యార్దులు, ఇతర పాఠశాలల, కళాశాల విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భముగా జి.యం. మాట్లాడుతూ ఈ ఆర్ధిక సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక ఉత్పత్తిరవాణాలో ఏరియా ముందంజలో ఉన్నదని, మిగిలిన లక్షాలను సాదించడంలో ప్రతిఒక్కరు భాగస్వాములై కంపని ఆర్ధిక స్థితిని పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భముగా ఏరియా లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని కుటుంబ సమేతంగా సన్మానించారు. అనంతరం వివిధ గనులు, విభాగాలలో అత్యుత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులకు నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు. అదేవిధంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ హైస్కూల్ అధ్యాపకులు విద్యార్దులతో పాటు ఇల్లందు పట్టణం లోని అన్ని స్కూల్స్ అధ్యాపకులు విద్యార్దులు వారి వారి పాఠశాలల తరపున మార్చ్ ఫాస్ట్, పిరమిడ్స్, దేశభక్తి జానపద నృత్యాలు సాంస్కృతీక కార్యక్రమాలు, దేశనాయకులస్వాతంత్ర సమరయోదుల వేషధారణలు,తెలంగాణా సంస్కృతీ ప్రతిబింబించే వేషధారణలు ఆసాంతం జనవాహినిని విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య, సేవా అద్యక్షురాలు నిమ్మి ఆనంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహలాద్, డిజిఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, డిజిఎం (సివిల్) రవి కుమార్, పర్సనల్ అధికారులు కృష్ణ, సాయి స్వరూప్ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, ఏరియా ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు,ఏరియా లోని గనుల, అన్ని విభాగాల ఉన్నతాధికారులు కార్మికులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్).– 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అనంతర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్నపురెడ్డిపల్లి, రాజాపురం, ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వరరావు, చల్ల భాస్కరరావు, ఉండేటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ షాహీనా, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో అన్నపూర్ణ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, సేర్ఫ్ కార్యాలయంలో ఏపిఎం రాంభద్రయ్య, పెంట్లం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ సాయి తరుణ్, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు ప్రియాంక, రైతు వేదికలలో ఏఈఓ లు, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గణతంత్రర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణంగా,ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నడుచుకోవాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన ప్రజాస్వామ్య వ్యవస్థకు పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పలు కార్యాలయ్యాల సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రంగా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, పోలీస్ స్టేషన్లో సిఐ రవీందర్, గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సీతారాములు, ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యనారాయణ, వివేకవర్ధిని డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ వరలక్ష్మి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, వివిధ పాఠశాలల్లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

– ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండలంలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల పతాక ఆవిష్కరణ మండల కేంద్రంలోని పలు కార్యాలయాలలో నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, జిసిసి కార్యాలయంలో మేనేజర్ సుగ్గల నరసింహారావు, ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి మణిదీప్, స్థానిక పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి కిషోర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఆర్ సి హెచ్ నాగేశ్వరరావు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహమ్మద్ ముజాహిద్, కో–ఆపరేటివ్ కార్యాలయంలో కోపరేటివ్ చైర్మన్ రావు జోగేశ్వరరావు, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి, జండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు,స్థానిక సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, మందలపల్లి ఎంపీటీసీ అజయ్ కుమార్, దమ్మపేట ఉప సర్పంచ్ దారా యుగంధర్, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే బుడే, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, వార్డు సభ్యులు పగడాల రాంబాబు, మండల కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా, సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దమ్మపేట పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకున్న బీసీ సంక్షేమ అధికారి గద్దల

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా భద్రాచలం బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి గద్దల నరసింహారావు తమ ఉద్యోగ విధులు పట్ల ఎంతో అంకితభావంతో ఆయన చేసిన సేవలను గుర్తించి , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, వెనుకబడిన తరగతుల జిల్లా సంక్షేమ అధికారి ఇందిరా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధుల పట్ల ప్రతి ఒక్క ఉద్యోగి అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసరా పేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ ప్రియాంకల ,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ,అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ జిల్లా అధికారి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి



అశ్వాపురం,సూర్య(మేజర్న్యూస్)- కొత్తగూడెంలో నిర్వహించిన రిపబ్లిక్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అశ్వాపురం అధ్యక్షుడు తుళ్లూరు బ్రహ్మయ్యకి ప్రశంస పత్రం అందజేసారు. ఈ క్రమంలో అశ్వాపురం మండల ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం నాయకత్వం బ్రహ్మయ్యని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్ ఉద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్, గొల్లగూడెం ఎంపీటీసీ ఎనిక రవి, సీనియర్ నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్, వార్డ్ నెంబర్ సవలం అనిల్, చంద్రకళ, యువజన నాయకులు వలబోజు మురళి, అక్కినపల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

## వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - ఛత్తిస్ ఘడ్ నుంచి వలస వచ్చి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని సామజిక కార్యకర్త పి. క్రాంతి కోరారు. శుక్రవారం ఆదివాసీ జీవన విధానం ఆధ్వర్యంలో తోగూడెం వలస ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2000 సంవత్సరం ముందునుంచే వారు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకొని ఇక్కడే జీవిస్తున్నారని, అలాగే పోడు వ్యవసాయం చేస్తున్నారని నేటికీ వీరికి అటవీ హక్కుల పోడు పట్టాలు అందలేదాన్నారు. ప్రభుత్వం వీరిపట్ల చిన్న చూపుచుస్తుందన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వచ్చినంత మాత్రాన వీరు ఎస్టీ లు కాకుండా పోతారా అని ప్రశ్నించారు. తక్షణమే వీరిని స్థానికులుగా గుర్తించి వీరిని షెడ్యూల్ తెగలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జీవన విధానం నాయకులు సోయం బాబురావు (చిన్నారి), మడివి రాము, ఈసం విజయ రావు, బషీర్ పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా కొత్వాల రైతు సోదరులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు , కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, యర్రంశెట్టి మధుసూదనరావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ సిఈఓ జి. లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభా రాణి, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులు అంకితభావంతో పని చేయాలి

-భద్రాచలం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు రెడ్డి



భద్రాచలం, సూర్య(మేజర్న్యూస్) - జర్నలిస్టులు తమ వృత్తి లోఅంకితభావంతో పనిచేయాలని భద్రాచలం పట్టణ సిఐ నాగరాజు రెడ్డి అన్నారు. భద్రాచలం జర్నలిస్ట్ ఫారం ఆఫ్ భద్రాద్రి ప్రెస్ క్లబ్ క్యాలెండర్ను భద్రాచలం పట్టణ సి.ఐ నాగరాజు రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో రాజ్యాంగం చట్టబద్ధత కల్పించిన రోజు నేపథ్యంలో ముందుగా అధికారులకు, అనధికారులకు, ప్రజలకు పాత్రికేయులకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో జర్నలిస్టులు కళ్ళు, చెవుల వంటి వారని కనుక పాత్రికేయులు తమ వృత్తిలో అంకితభావంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య రథసారథిగా ఉంటూ గ్రామాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యల ను ప్రభుత్వాలకు చేరవేసి, అక్కడనుండి ప్రజలకు చేరవేసి పరిష్కరించే దిశలో మీడియా పోషించే పాత్ర ఎంతో అమోఘమైనదని కొనియాడారు. నిత్యము వార్త సేకరణలో నిమగ్నమై ఉండే పాత్రికేయులు యదార్థ కథనాలను వ్రాసి ప్రజలకు, అందించాలని ఆయన కోరారు. జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి ప్రెస్క్లబ్, రానున్న రోజుల్లో మంచి పేరు తెచ్చుకొని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో నిలవాలని, ప్రెస్ క్లబ్ సభ్యులు వారి వృత్తిలో నైపుణ్యతను పెంచుకోవాలని, ప్రజాస్వామ్య దేశంలో పాత్రికేయులుగా రాణించాలంటే పట్టుదల అంకిత భావం ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొడ్డు ఆనంద్, సెక్రెటరీ జోసెఫ్, ట్రెజరీ అనిల్, ప్రెస్ క్లబ్ పి.ఆర్.వో మదార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్)- గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తిరుమలచారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో వివేక్ రామ్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజ్ కుమార్, పంచాయితీ కార్యాలయాలల్లో సర్పంచులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, సోసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ వైస్ ఛైర్మన్ ఆవుల నాగిరెడ్డి, బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పి నిర్మల, మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి శంకర్, బూర్గంపాడు ప్రింటీమీడియా ప్రెస్ క్లబ్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పండగ రాములు, మోరంపల్లిబంజరు పశువైద్యశాలలో వైద్యాధికారి రవీందర్లు, ఐకేపీ కార్యాలయంలో ఏపిఎం నాగార్జునలు జాతీయ జెండాలను ఎగుర వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తెచ్చిన మహానుభావుల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. మిఠాయిలను పంపిణి చేశారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఆట పాటలను నిర్వహించి బహుమతులను అందిచారు. మండల కేంద్రంలోని స్థానిక న్యూ సెంచరీ హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులతో కలిసి ప్రధాన వీధుల నందు జాతీయ సమైక్యత నినాదాలతో ర్యాలీ కొనసాగించారు. ఈర్యాలీ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకుంది ఈ ర్యాలీలో పలువురు విద్యార్థులు జాతీయ నాయకులు వేషదారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సర్పంచులు సిరిపురపు స్వప్న, ఎంపివో సునీల్ శర్మ, పిఆర్ఎఈ వెంకటేశ్వర్లు, ఏపివో విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ రాం నరేష్, ఆర్ఐలు నరసింహారావు, ముత్తయ్య, మాజీ ఎంఈఓ గంజి బాబు ఉపసర్పంచులు, గ్రామ పంచాయితీ సెక్రటరీలు, ప్రింటీమీడియా గౌరవ అధ్యక్షులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, గుద్దేటి ప్రవీణ్ కుమార్, తోకల మోహన్ రావు, ప్రింట్ మీడియా కార్యదర్శి అజ్మీరా వెంకన్న, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కోశాధికారి జక్కిరెడ్డి మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల జోషి, సభ్యులు గౌడపర్తి రాంబాబు, ఏఈవోలు రవితేజరెడ్డి, ప్రసాద్, నాగ వైష్ణవి, రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది. మాజీ ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, స్థానిక గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విధుల్లో ఉత్తమ సేవలు అందించిన గుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా అత్యుత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ చేతుల మీదుగా అత్యుత్తమ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో విధుల పట్ల మరింత అంకిత భావంతో పనిచేసి మరిన్ని పురస్కారాలు అందుకుంటానని అన్నారు.

## మేదరి సంఘ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-మహేంద్ర కుల సంఘం (మేదరి)ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇల్లందు పట్టణ పరిధిలోని వ్యవసాయం మార్కెట్ ఎదురుగా గల మేదరి మహేంద్ర కుల సంఘం ఆఫీస్లో అధ్యక్షుడు నీలం రాజశేఖర్ పతాకావిష్కరణ గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలు స్వేచ్ఛ సమానత్వం సామాజిక అభివృద్ధి ఆత్మగౌరవంతో ప్రజలు జీవించాలని, భారత రాజ్యాంగాన్ని దేశంలో అమలు పరిచినటువంటి రోజు కావున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి యనమనగండ్ల సైదులు , ఉపాధ్యక్షుడు వలిపి రెడ్డి రాజలింగం, గౌరవ సలహాదారులు శనిగరపు లక్ష్మణ్ , పోతు రాజమల్లు, సహాయ కార్యదర్శి రవికాంత్, కార్యవర్గ సభ్యులు, బాల రాజు, భాస్కర్ ,పోతు,శబరీస్, బొల్లం కనకయ్య ,వినయ్, శేఖర్,మహేష్ , లిఖిత్ బన్నీ, యోగేశ్వర్, మనవిత తదితరులు పాల్గన్నారు.

## గణతంత్రవేడుకలలో జిల్లా కలెక్టర్ చే ప్రశాంస పత్రం అందుకున్న సిడిపిఓ కనకదుర్గ..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన 75 వ గణతంత్ర వేడుకలలో భాగంగా పలు శాఖలలో విధులు నిర్వహిస్తున్న అదికారులకు వారి శాఖలలో సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రయాంక ఆలా పలువురు అధికారులకు ప్రశంస పత్రాలను అందచేశారు. ఈ క్రమంలోనే పట్టణానికి చెందిన దర్శి కనకదుర్గ పాల్వంచ సీడీపీఓ గా విధులు నిర్వహిస్తూ అదికారుల ప్రశంసలను అందుకొని వారి శాఖకు జన్మభూమి కి వన్నెతెచ్చారు. ఈ దిశలోనే సీడీపీఓ కనకదుర్గ ఎక్కడ విధులు నిర్వహించిన ఆయా శాఖ నిర్వహణ, పట్టుదల, కృషి కలిగి అధికారులతో శభాష్ అనిపించుకోవడం వారి నైజం ఈ సందర్బంగా కలెక్టర్ ప్రయాంక ఆలా,అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా పోలీస్ అధికారి రోహిత్ ఆధ్వర్యంలో ప్రశంస పత్రం ఆడుకోవడం పట్ల పట్టణంలో పలువురు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ నూతన ప్రెస్ క్లబ్ లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ బాబా సాహెబ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ననుసరించి భారతదేశం ప్రజాస్వామ్యకు,సామ్యవాద,లౌకిక,గణతంత్ర రాజ్యాంగా భారతదేశం అవతరించిందని గుర్తుచేసారు.ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి ఆగష్టు 15,1947 స్వాతంత్రం సిద్ధిస్తే, ప్రజాస్వామ్యక దేశంగా జనవరి 26 న జరుపుకునే రోజునే గణతంత్ర దినోత్సవం అని తెలియచేసారు.మనదేశం అతి పెద్ద లిఖిత ద్రుడ రాజ్యాంగం గా అవతరించుటకు ప్రపంచ దేశాల్లోని రాజ్యాంగాలను క్రోఢీకరించి పెద్ద రాజ్యాంగాన్ని తయారుచేసిన అంబేద్కర్ గొప్ప వాడని కొనియాడారు.ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి అబ్బురాం,చంద్ర నర్సింహారావులు,గాంధీ చిత్రపటానికి రుద్రారపు సంజీవ్ కుమార్ లు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ సుభాని ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, పంజాల వెంకట్ గౌడ్, మాళోత్ నాగేశ్వరరావు, జగదీష్, మస్నా శ్రీనివాసరావు, పోటు పుల్లారావు, జీవీ రత్నం, కోలా అంజన్ రావు, దారా శ్రీనివాసరావు, మాదార్ నాయక్, రమేష్, రామ్ కిషోర్, పిట్టల సంపత్, సంతోష్, అల్లాడ రమేష్, వీరన్న, ఎడ్లపల్లి శ్రీనివాసరావు, వెంగళరావు, సొల్లు పుల్లారావు,శనగ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకులుగా ప్రజాసంక్షేమమే లక్ష్యం







స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనల్ని మనం పరిపాలించుకోవడానికి దేశానికి రాజ్యాంగం అవసరమని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసి రాజ్యాంగ ముసాయిదా కమిటి ఛైర్మన్ గా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను ఎన్నుకున్నారు. ముసాయిదాకమిటి రూపొందించిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో జనవరి 26ను నాటి నుండి గణతంత్ర దినోత్సవంగా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగ రచనలో వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో ప్రజలకు అన్ని హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించారు. బ్రిటీష్ పరిపాలన నుండి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని తెలిపారు. దేశ భక్తుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నందున జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి తెలియచేస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నాని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువ సమస్యలు భూ సంబంధమైనవే రావడం ప్రభుత్వం గుర్తించింది. అందుకే ధరణి పోర్టల్ స్థానంలో సమగ్ర భూ సమస్యల పరిష్కారం కోసం భూ మాత పేరుతో పోర్టల్ తెస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు హామి ఇచ్చారు. త్వరలోనే ఆ కార్యాచరణ మొదలవుతుంది. ల్యాండ్ కమిషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను పరిరక్షించే కార్యక్రమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీర్ఘకాలిక భూ సమస్యలకు పరిష్కారం చూపనున్నాం. రాష్ట్ర ప్రభుత్వ వినూత్న ఆలోచన ఫలితంగా ఆవిష్కృతమైన భూ మాత పోర్టల్ సేవలు, రెవిన్యూ చట్టం అమలు ద్వారా వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు ప్రక్రియ సులభతరం చేయనున్నట్లు తెలిపారు.

– మహాలక్ష్మి పథకం:– ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషం. ప్రజా సంక్షేమంలో ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం ఈ పథకాలు, తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్ములను చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకున్నాం. ఈ పథకం మహిళలకు ప్రయాణ సౌలభ్యాన్ని కలిగిస్తుంది. ఆర్థిక పురోగతి సాధన లక్ష్యంగా వివిధ పనులకు వెళ్లే వారికి, విద్యార్థులకు, మధ్య తరగతి మహిళలకు, ట్రాన్సిండర్లుకు ఉపయోగపడుతుంది. ఆర్టీసి బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుండి ఎక్కడికైనా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. విద్యార్థినులు పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ఎంతదూరమైనా వెళ్లి చదువుకోవడానికి అవకాశం ఏర్పడింది. ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకోవాలంటే ప్రయాణ సమయంలో మహిళలు ధృవీకరణ కోసం ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డును కండక్టర్కు చూపాల్సి ఉంటుంది. డిసెంబర్ 9వ తేదీన ప్రారంభించిన ఈ మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 10 లక్షల 19 వేల 201 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు.

రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం 10 లక్షలకు పెంపు:– పేదలకు మెరుగైన వైద్య సేవలు, సదుపాయాలు విషయంలో ఏ వ్యక్తి ప్రాణాలు కోల్పోకూడదని, ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ అనే గొప్ప పథకాన్ని తిరిగి ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా సేవలను మరింత విస్తృత పరిచి 10 లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా తెచ్చిన పథకాన్ని ప్రారంభించుకున్నాం. నిరుపేద వర్గాల ప్రజలు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా 10 లక్షల రూపాయల వరకు విలువైన వైద్య సేవలు పొందడానికి అవకాశం కల్పించాం. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 37 వేల 530 మంది నమోదయ్యారు. డిసెంబర్ 9 న ప్రారంభమైన ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షలకు పెంపు పథకంలో 252 మందికి వివిద రకాల వైద్య సేవలు అందించాం. ఇందుకు గాను 3 లక్షల 71 వేల 500 రూపాయలు ఖర్చు అయ్యాయన్నారు.

ప్రజాపాలన కార్యక్రమం::– ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ప్రజాపాలన ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టాం. డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు 8 రోజుల పాటు జిల్లాలోని 481 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాల్టీల పరిధిలోని 105 వార్డుల్లో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రెండు గ్రామసభలు నిర్వహించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు షెడ్యూలు తయారు చేశాం. నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం పంచాయతీల్లోను, మున్సిపల్ వార్డుల్లోను గ్రామ సభలు నిర్వహించు సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియచేసేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాం. జిల్లాలో మొత్తం 3 లక్షల 34 వేల 227 దరఖాస్తులు రాగా ప్రతి దరఖాస్తుకు ముట్టినట్లు రశీదు ఇచ్చాం. ప్రజాపాలనలో వచ్చిన అన్ని దరఖాస్తులు ప్రభుత్వం నిర్దేశించిన పోర్టల్లో నూరుశాతం అప్లోడ్ చేశాం. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా భద్రపరచినట్లు తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు చర్యలు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సన్నద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం పట్ల ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ సిబ్బందికి, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందించిన మీడియా మిత్రులను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రతిగ్రామం యూనిట్గా ప్రణాళికలు రూపకల్పనతో ప్రభుత్వం ముందుకెళ్తున్నది. రైతు బాగుంటే ఊరు బావుంటుంది, రైతు చేతిలో నాలుగు రూపాయలు ఉంటేనే ఊరి ఆర్థిక పరిస్థితి బావుంటుంది. రైతును బలోపేతం చేయడం ద్వారా పల్లెలు కళ కళలాడేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యం. శాసనసభ ఎన్నికలు, ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు, ప్రజాపాలన కార్యక్రమాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎంతో విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. గత సంవత్సరం జూలైలో వచ్చిన గోదావరి వరదల వల్ల ఏ ఒక్కరికి ప్రాణాపాయం కలుగకుండా రక్షణ చర్యలు తీసుకున్నాం. ఇన్ని కార్యక్రమాలు సజావుగా, సక్రమంగా జరిగేందుకు ప్రభుత్వ యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించిన ప్రజలను అభినందిస్తున్నాను. మారుమూల గ్రామాలు, నిరుపేదలు అధికంగా నివసిస్తున్న జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావుకి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులకు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, అధికార యంత్రాంగానికి, కృతజ్ఞతలు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం దాతల వితరణ



పాల్వంచ రూరల్ ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ మండలంలోని జడ్పీఎస్ఎస్ జగన్నాధపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం సమయంలో అల్పాహారం (స్నాక్స్ ) అందించేందుకు గాను అదే గ్రామానికి చెందిన టి. షణ్ముఖ చారి, రూ.5 వేలు, గంధం నరసింహారావు రూ . 2 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలలో జరిగిన జండా వందన కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడిన అనంతరం ఈ ఆర్థిక సాయం ను ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీరామ్మూర్తి, సర్పంచి అనిత, వైయస్ సర్పంచ్ పాటి వీరభద్రం, మాజీ జెడ్పిటిసి నందా నాయక్, సహోపాధ్యాయులు భవానీ దేవి, పీఈటి మదన్మోహన్ ల చేతుల మీదుగా అధిక సహాయాన్ని అందజేశారు. ప్రతిరోజు విద్యార్థులకు సాయంత్ర సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం అందించాలని ఉద్దేశంతో దాతలు వారు ఇద్దరు ముందుకు వచ్చి ఈ ఆర్థిక సాయం చేశారు.

## హెచ్ -64యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – కేటీపీఎస్ కాంప్లెక్స్లో హెచ్ – 64(ఏఐటి యూసి ) యూనియన్ ఆఫీస్ వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రాజేష్ బాబు ప్రతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా సుదీర్ఘకాలంగా విద్యుత్ సంస్థలో పెండింగ్ లో ఉన్న ఈపీఎఫ్ టు జిపిఎఫ్ సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నిస్తాను అని కార్మికులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్, రాష్ట్ర అధ్యక్షులు రావుల మురళి, కోన నాగేశ్వరరావు, ఎస్ ఎస్ కే రవికుమార్, ఆర్టిసి నాయకులు బాలరాజు, మధు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జాతీయ జెండాను ఆవిష్కరించినఎమ్మెల్యే పాయం**

మణుగూరు, సూర్య (మేజర్న్యూస్)– మణుగూరు మండలం గాంధీ బొమ్మ సెంటర్ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భముగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్లు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఎగరవేసారు. అనంతరం మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి తదుపరి నూతన సంవత్సర డైరీను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మెటల్ రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**– పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**

టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్) – సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రం నుండి బోడు పరిసర ప్రాంతాలకు వెళ్లడానికి పెట్రాంచేలక స్టేజి నుండి కారేపల్లి తండా వరకు విఎస్ ఆర్ కె కాంట్రాక్టర్ రోడ్డు టెండర్ దక్కించుకున్నారు. దీంతో రోడ్డు తవ్వి కంకర పరిచారు. బీటీ రోడ్డు వేయడానికి సిద్ధం చేసి రోడ్డు పై తారుపోయడం ఆపారు. దీంతో నిత్యం ఈ మార్గం గుండా నిత్యం ప్రజలు ప్రయాణిస్తూ ఉంటారు. కనీసం రోడ్డుపై నీళ్లు కూడా చల్లకపోవడంతో దుమ్ము లేచి పక్కనున్న పంట పొలాలపై పడి పంటలు నాశనం అవుతున్నాయని ప్రజలు అంటున్నారు. వాహనాల రాకపోకల వల్లన దుమ్ము లేవడంతో వెనక వచ్చే వాహనాలు కనపడకపోవడం, ఎదురెదురుగా వాహనాలు దిక్కుంటున్నాయని, కంకర రోడ్డుపై తేలడంతో వాహనదారులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులైతే



కిందపడి గాయాల పాలవుతున్నారని పెద్ద పెద్ద వాహనాలు వెళ్తున్నప్పుడు ప్రజలు ఆ రోడ్డుపై వెళ్లాలంటే భయపడుతున్నారని,కంకర లేచి తగిలితే గాయాల పాలవుతాయని భయపడు తున్నామంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిని సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారిపై నిత్యం ఎవరో ఒకరు గాయాల పాలవుతూ ప్రాణాపాయ స్థితికి వెళ్తున్నారని. గుండాల మండల ప్రజలు భద్రాద్రి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ఈ దారి గుండానే వెళ్తారని, త్వరలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఆరంభం కానున్నదని. చాలా మంది భక్తులు ఈ మార్గం గుండా ప్రయాణం చేస్తారని. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డుపై తారు వేసి ప్రజల కష్టాలు తీర్చవలసిందిగా కోరుతున్నారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాదం ఆధ్వర్యంలో నూతన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు రామనాథ మాట్లాడుతూ పార్టీని కార్యకర్తలు మరింత ముందుకు సాగేందుకు నూతన కార్యలయం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడే నేత, మృదుస్వభావి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఏర్పడ్డది నాయకుల ప్రభుత్వం కాదని ప్రజా ప్రభుత్వమని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు కాంగ్రెస్ పార్టీ కాలంలోనే మారాయన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బూత్ స్థాయిలో కష్టపడి పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకు వచ్చారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా ప్రైవేటు పాఠశాల గణతంత్ర దినోత్సవ వేడుకలు














ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – పట్టణపరిధిలోని ప్రైవేటు పాఠశాలలలో అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటపాటలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పల్లె పాటల నృత్య ప్రదర్శనలతో ఫాన్సీ డ్రస్సులతో తల్లిదండ్రులను రంజింప చేశారు. మార్గదర్శని గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో జరిగిన కార్యక్రమాలను తిలకించేందుకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ రాంబాబులు పాల్గొన్నారు.ఈ పాఠశాల నుండి స్థానిక సింగరేణి యాజమాన్యం నిర్వహించిన అంతర పాఠశాలల పోటీలలోను తమ పాఠశాల మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సాంస్కృతిక సత్తాను ప్రదర్శింప చేశారు.

**–మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు**

పట్టణంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నెడుం తుండం జెండా ఆవిష్కరణ చేశారు. ఆటపాటలను నిర్వహించి బహుమతులను అందజేశారు. మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి సింగరేణి యాజమాన్యం నిర్వహించిన అంతర్ పాఠశాలలో మాస్ డ్రిల్, పరేడ్ తదితర సాంస్కృతిక పోటీలకు విద్యార్థిని విద్యార్థులను పంపించి తమ సాంస్కృతిక పోటీలలో సైతం ఏమాత్రం తక్కువ లేమని నిరూపించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ పాఠశాల ఇంచార్జి జీనా మేడం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**– జవహర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియంలో గణతంత్ర వేడుకలు**

కొత్త బస్టాండ్ సెంటర్లోని జోహార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆ పాఠశాల కరస్పాండెంట్ వెంకటస్వామి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆటపాటల్లో విద్యార్థి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**–భారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో**

భారత్ స్కూల్ ఆ పాఠశాల కరస్పాండెంట్ బండారి మోహన్ రావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు డిబేట్ కాంపిటీషన్ నిర్వహించారు. డిబేట్ కాంపిటీషన్లో గెలుపొందిన బహుమతులు అంద చేశారు.

–కాకతీయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో

ఇంద్రానగర్ లోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఆ పాఠశాల కరస్పాండెంట్ రామచంద్ర రావు సార్ జెండా ఆవిష్కరణ చేశారు. విద్యార్థి విద్యార్థులకు డాన్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు చేశారు.

**–సరస్వతీ గురుకుల ఇంగ్లీష్ మీడియం విద్యాలయంలో**

కరెంట్ ఆఫీస్ సెంటర్లోని సరస్వతి గురుకుల పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ నామా సుధాకర్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అంద చేశారు.

–మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో

సుభాష్ నగర్ లోని మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో రిపబ్లిక్ డే సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ సర్వేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం డిబేట్ కాంపిటీషన్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ప్రభుత్వ పాఠశాలలు అయిన జెడ్పి సుభాష్ నగర్ హై స్కూల్, గోవింద్ సెంటర్ లోని గర్ల్స్ హై స్కూల్, మెయిన్ రోడ్ హై స్కూల్, రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం విద్యాలయంల నుండి సింగరేణి యాజమాన్యం నిర్వహించిన అంతర్ పాఠశాలల పోటీలకు విద్యార్థినీ విద్యార్థులను పంపించి తమ విద్యార్థుల సత్తాను ప్రకటింపజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణవేణి, పోలీస్ స్టేషన్లో సీఐ ఇంద్రసేనారెడ్డి, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో వీరబాబు, సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్రావు, పలు ప్రభుత్వ పాఠశాలలో, కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ప్రాజెక్ట్ అధికారి ప్రహల్లాద, పార్టీ కార్యాలయంలో పంచాయతీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పలు పంచాయతీలకు చెందిన ఉత్తమ వర్కర్లకు ప్రశంస పత్రాలను ఎంపీడీవో, ఎంపీవో గాంధీ ,వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ ,స్థానిక సర్పంచ్ లు చేతులమీదుగా అందజేశారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ సొసైటీ ఆఫీసులో,జిల్లా సహకార బ్యాంక్ నందు జెండా ఆవిష్కరణ లలో పాల్గొన్న పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ ,ఉమ్మడి జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ లక్కినేని సురేందర్ రావు , సొసైటీ సీఈఓ , డైరెక్టర్లు, నాయకులు గుడిపూడి సత్యనారాయణ , మోహన్ రావు , ఆకారపు స్వప్న, శ్రీనివాసరావు, భూక్య చంద్రకళ, బానోతు ఇస్త్రారి , భుక్య బాలాజీ , చీమల సత్యనారాయణ, చీమల రాములు, చీమల లక్ష్మీనారాయణ, ధరావత్ కిషన్ , రవీందర్, సిపిఐ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు. గుగులోతు రామచందర్, సహాయ కార్యదర్శులు గుగులోతు శ్రీను.వాసం భద్రయ్య. ఏఐటీయూసీ మండల నాయకులు అయిత శ్రీరాములు. బానోతు వీరన్న. తేజావత్ మధు. తేజావత్ లక్ష్మణ్. వాసం నరేందర్. జాటోత్ భోజ్య. బానోత్ చందర్. వాంకుడోత్ లక్ష్మణ్. గుగులోతు సోనీ. లకావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ కిడ్జ్‌లో గణతంత్ర సంబురం





**ఖమ్మం, జనవరి 26:**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం 75వ గణతంత్ర సంబరం నిర్వహించారు .తొలుత పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ మన దేశం సంపూర్ణ స్వరాజ్యంగా 1950 జనవరి 26న గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలని స్వాతంత్ర సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు. రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పాఠశాల చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో అలరించారు.

## ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్..**
ఖమ్మం మామిళ్ల గూడెం లో గల శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినో త్సవ వేడుకలు జరిగాయి. ఆ వేడుకలలో పిల్లలు చక్కగా వివిధ రకాల స్కిట్లు, నృత్య ప్రదర్శనలు, చక్కని పాటలతో మరియ సందేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. కార్య క్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు గణతంత్ర దినోత్సవం గురించి చక్కగా వివరించారు. చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ అమూల్యమైన సందేశాలను విద్యార్థులకు అందించారు. డీన్ రాము,మరియు ఇన్చార్జి సుకన్య , పిపిటి ఇంచార్జి గీత , ప్రిన్సిపాల్ నీరజా మరియు ఉపాధ్యాయ బృందం గణతంత్ర దినోత్సవం గురించి అమూల్యమైన మాటలు చెప్పారు. కార్యక్రమం అనంతరం పిల్లలకు సీట్లు , మిఠాయి లు ఇచ్చారు.

## నేటి యువతరం మెచ్చే జావా 350 బైక్

### –తుమ్మల యుగంధర్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
నేటితరం కుర్రకారు మెచ్చే బైక్ జావా 350 అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు.ఖమ్మం పట్టణంలోని మమత రోడ్ లో జావా యజిడి షోరూమ్ లో జావా 350 ను తుమ్మల యుగంధర్ లంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా జావా యజిడి షోరూం ఖమ్మం యువతకోసం అందుబాటులోకి తీసుకొచ్చిన యజమాని గౌతం, కృష్ణ, భార్గవ్ లను అయన అభినందించారు.. ఈ సందర్భంగా ఆయన షోరూంలోని నూతన జావా యజిడి రకాలను చూసి నేటి యువతరం హుందాగ నడిపే ఏకైక బండి జావా అని అన్నారు..పూర్వ కాలంలో జావా యజిడి గ్రామాల్లో ఒకరిద్దరూ నడుపుతుంటే మాలాంటి వాళ్ళ ఎప్పటికైనా యజిడి పై ఒక్కసారైనా రైడ్ చేయాలనీ కూతుహలంగా ఉండేదని యుగంధర్ తన చిన్న నాటి జ్ఞాపకాలను నేమరవేసుకున్నారు.ప్రస్తుతం మార్కెట్లో జావా యజీడి బండ్లకు తెగ డిమాండ్ ఉందని యుగంధర్ తెలిపారు.యజిడి షోరూంలు ఖమ్మం, కొత్తగూడెంలో ఏర్పాటు చేయటం యువకులకు వరప్రదాయినిగా మారిందని యుగందర్ కొనియాడారు.తుమ్మల యుగంధర్ లాంచ్ చేసిన జావా యజిడి 350 మోడల్ 2,18 లక్షలకు మార్కెట్లో అందుబాటులో ఉందని షోరూం నిర్వాకులు గౌతం, కృష్ణ, భార్గవులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

### – మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

### – ఖమ్మం, కూసుమంచిలోని క్యాంపు ఆఫీసుల్లో జాతీయ జెండావిష్కరణ









**ఖమ్మం :సూర్య (మేజర్ న్యూస్):**
దేశ సర్వసత్తాక ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం, కూసుమంచిలోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు సుదినం అని అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో మంత్రి పొంగులేటి అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతాయని భరోసా ఇచ్చారు. ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, మౌలిక సదుపాయాల కల్పన దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు.ఆటో అడ్డాల వద్ద : ఐ ఎన్ టీ యూ సీ ఆధ్వర్యంలో ఐటీ హబ్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్, పాత బస్టాండ్, టీటీడీ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ల వద్ద, తారకరామ ఆటోనగర్ లో ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జలగంనగర్, మేకల నారాయణ నగర్ తో పాటు పలుచోట్ల నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని దయాకర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు.రక్తదానం శిబిరంలో.... గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మోషే బేతెస్థ స్వస్థత ప్రార్ధన సేవా మందిరంలో ఫాస్టర్ మోషే సాల్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులను దయాకర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొంగర జ్యోతిర్మయి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎంపీపీలు వజ్జా రమ్య, బోడ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండలాధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు, కొప్పుల అశోక్, నాయకులు మద్ది మల్లారెడ్డి, జొన్నలగడ్డ రవి, మియాభాయ్, ముస్తఫా, షేక్ ఇమామ్, అజ్మీరా అశోక్ నాయక్, చంద్రూ నాయక్, కానుగుల రాధాకృష్ణ, మొక్కా శేఖర్ గౌడ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ రుడావత్ రమాదేవి, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళారెడ్డి, పెంద్ర అంజయ్య, ఐ ఎన్ టీ యూ సీ నాయకులు విప్లవ్, నాగరాజు, ప్రసాద్ వీరితో పాటు పలువురు సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు , ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్:**
స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్ నందు 75వ గణతంత్ర దిన్సోతవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వసత్తాక సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిందని రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ “ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితమే ఈ రిపబ్లిక్ డే” అని పేర్కొన్నారు .నేడు భారతదేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రోజని, 1930లో భారత జాతీయ కాంగ్రేస్ లాహొర్ సభలో జనవరి 26న సంపూర్ణ స్వరాజ్యాన్ని ప్రకటించింది. రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేసి 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించి 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకవచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. మనదేశం స్వతంత్రం తరువాత భారతీయ పార్లమెంట్‌లో పూర్తిగా ప్రజాస్వామ్య గణతంత్రం అయ్యింది అంటూ, మనమందరం ప్రాథమిక హక్కులను కాపాడుకుంటూ ప్రాథమిక విధులను నిర్వర్తిస్తూ ప్రతి ఒక్కరు రాజ్యాంగ బద్దంగా జీవించాలని రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తూ విద్యార్థులను నూతన ఆవిష్కరణలవైపు ఆలోచింపచేసేలా విద్యాభోదన చేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతామని తెలియజేసారు.రెజొనెన్స్ పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ భారతదేశంలో



గణతంత్ర దినోత్సవాన్ని భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని విద్యార్థులు అందరూ రాజ్యంగ విలువలను కాపాడుతూ ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థానాలకు ఎదగటానికి రెజొనెన్స్ శ్రీనగర్ పాఠశాల మంచి వేదికగా ఉంటూ విలువలతో కూడిన విద్యను అందిస్తామని తెలియజేశారు.విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ నాయకుల వేషాధారనలో ఫ్యాన్సీ డ్రెస్‌లలో చిన్న చిన్న పిల్లలు ఆకర్షణగా నిలిచారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు ఆటపాటలలో గెలుపొందినవారికి బహుమతులు ఇచ్చి పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ప్రోత్సహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మౌంట్ ఫోర్ట్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్..**

75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ,మౌంట్ ఫోర్ట్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సామాజిక సేవకులు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.వి.జోష్, బ్రదర్ థామస్ మధాను, బ్రదర్ ప్రణయ్ తో కలిసి,...రాజ్యాంగ రచనా సంఘ అధ్యక్షులు, భారత ప్రథమ న్యాయ శాఖామాత్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలోనే గొప్ప సామాజిక సేవకులుగా పేరుపొంది ఈ గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన, డాక్టర్ శ్రీనివాసరావు గారిని పాఠశాల యాజమాన్యం మరియు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం లు ఘనంగా సన్మానించాయి. భవిష్యత్తులో అత్యున్నత అత్యుత్తమమైన పద్మశ్రీ లాంటి అవార్డులను అందుకోవాలని కోరారు. తదుపరి డాక్టర్ అన్నం మాట్లాడుతూ....తన జీవితమంతా అనాథ శవాలకు అంత్యక్రియలను నిర్వహిస్తూ... అన్నార్తుల, అభాగ్యుల, అనాథల సేవలోనే గడుపుతానని పేర్కొన్నారు.సన్మాన కర్తలైన మౌంట్ ఫోర్ట్ హై స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.తదుపరి రంగోలి పోటీలలో విజేతలైన ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్రీకాంత్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి భద్రయ్య, విద్యావేత్త కొంకిమళ్ళ మృత్యుంజయరావు, ఖమ్మం మూడవ నగర అభివృద్ధి సాధన సమితి (కే మాస్), అధ్యక్షులు వేలంపల్లి వెంకట సుబ్బారావు , ఉపాధ్యాయులు తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా రిపబ్లిక్ వేడుకలు





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్..**

ఖమ్మం నగరంలోని పాకబండ బజార్ ప్రాంతంలో గల యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించటం వల్లనే ప్రస్తుతం చిన్న రాష్ట్రాల ఏర్పాటు జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పలు రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలు ఎన్నుకున్న రంగంలో మంచి మార్గంలో అభివృద్ధి చెందటం కూడా దేశ సేవ చేసినట్లేఅన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవంతో ఉంటూ వారు వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. ఎంచు కున్న రంగంలో అంకిత భావంతో ముందుకు సాగితే అదికూడా దేశ సేవ కిందకే వస్తుందని తెలిపారు. మహానీలుల స్ఫూర్తితో నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డాఎఎ యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల అభివృద్ధికి అండగా నిలుస్తాం

## -కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ఏకగ్రీవంగా తీర్మానం
## -సంఘం అధ్యక్షులు మాధవరపు అశోక్ బాబు, ఉపాధ్యక్షులు పాగి బాలస్వామి





**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం అండగా నిలవాలని కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి అధ్యక్షతన సంఘం కో-ఆర్డినేటర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు మాధవరపు అశోక్ బాబు, ఉపాధ్యక్షులు పాగి బాలస్వామి, సెక్రెటరీ మహమ్మద్ జమీర్, జాయింట్ సెక్రెటరీ పోతినేని హనుమంతరావు, ట్రెజరర్ బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చావా రామచంద్ర రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పల్లపోతు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలకు తగు సూచనలు చేశారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందరూ కృషి చేస్తారని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. కళాశాల అభివృద్ధి కొరకు సభ్యులు చూపిస్తున్న సహాయ సహకారాలకు కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక బృందం పూర్వ విద్యార్థి .సంఘ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలుమ్ని కో-ఆర్డినేటర్ జి. అరుణ, అధ్యాపకులు డాక్టర్ ఎస్ ఇందిర, డాక్టర్ కె.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకేతర బృందం శ్రీ హరినాథ్ బాబు, వెంకటేశ్వరరావు, అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్..**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరం లోని ఆర్జేసి డిగ్రీ కళాశాలలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అతిధి గా హాజరై జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం ఆయన గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య,ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇంచార్జీ లు వెంకట రెడ్డి, ఉపేందర్ లతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

# ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్..**

ఖమ్మంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుక లను ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోళ్ల రాధాకృష్ణమూర్తి జండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో సూపర్ సోనిక్ దేశంగా అభివృద్ధి పథంలో నడుస్తుందని అందుకు ప్రతి భారతీయుడు గర్వపడాలని అందుకు ప్రతిష్టంగా ఉన్నటువంటి మన రాజ్యాంగాన్ని నిర్మించిన మహా మహులు అందరికీ మనం రుణపడి ఉన్నామని అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య కార్యవర్గం గుమ్మడవల్లి శ్రీనివాస్, దేవకి శ్రీనివాస్, మాశెట్టి వరప్రసాద్, బూర్ల పుల్లారావు, గుంటుపల్లి దివాకర్ గుప్తా, నకరికంటి సతీష్, గెల్లా కృష్ణవేణి, లక్ష్మీనరసింహారావు, రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం, ఎడమ కంటి రామారావు, కూరా శ్రీనివాస్, ఉటూరి లక్ష్మీనరసింహా రావు, ఎర్రం రామకృష్ణ, కొదుమూరి మోహన్రావు, పోలా హరినాథ్, గెల్లా రవి, కిరణ్ కుమార్, విన్నమూరి వెంకట సుబ్బారావు, మానేపల్లి నగేష్, కుమ్మరకుంట్ల శ్రీనివాసరావు, పాల్వాయి సీతయ్య, యక్కల ప్రసాదరావు, దేవరశెట్టి లక్ష్మణ గుప్తా, పసుమర్తి నాగేశ్వరరావు ఎర్రమల సుదర్శన్ రావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# టెక్నికల్ సైన్స్ ఎక్స్పోను సందర్శించిన వసతి గృహ విద్యార్థులు



**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్..**

ఖమ్మం నగరంలోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న "సృజనోత్సవం-2024" కార్యక్రమంలో భాగంగా,.. ఈరోజు టెక్నికల్ సైన్స్ ఎక్స్పో జరిగింది, దీనిలో ఖమ్మం నగరంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం (బి) విద్యార్థులు , బాలికల వసతిగృహం (ఏ), బాలికల ఆనంద నిలయం వసతిగృహం విద్యార్థినిలు పాల్గొని, ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాల విద్యార్థినులచే రూపొందించబడిన వివిధ రకాల సైన్స్ పరికరాలను పరిశీలించి వాటి విశేషాలను తెలుసుకోవడం జరిగింది. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ విద్యార్థులకు అక్కడ విశేషాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, నాలుగో తరగతి సిబ్బంది కే.తిరుపతిరావు, బి.తిరుమల పాల్గొన్నారు.

# వాణి ఐటిఐ సారధి నగర్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)

స్థానిక సారధి నగర్ వాణి ఐటిఐ కళాశాల నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ గారు జెండాను ఆవిష్కరించారు. కళాశాలకు విశిష్ట అతిథిగా విచ్చేసిన బి.సతీష్ కుమార్, టెక్ మహీంద్రా, హైదరాబాద్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటిఐ ఇండస్ట్రీ అనుసంధానంలో తన వంతు సహాయ సహకారాలు ఐటిఐకి అందిస్తానని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ప్రతి విద్యార్థిని విద్యార్థి క్యాంపస్ ప్లేస్మెంట్ కొరకు అవసరమైన టెక్నికల్ స్కిల్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి సాజుద్దీన్ మాట్లాడుతూ ఐటిఐ తర్వాత అప్రెంటిషిప్ పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు గవర్నమెంట్ కొలువులలో బీహెచ్ఈఎల్, కేటీపీఎస్, ఎన్టిపిసి, సింగరేణి, రైల్వే, టి.ఎస్.ఆర్.టి.సి తదితర ప్రభుత్వ ప్రభుత్వేతర రంగాలలో ఉద్యోగ ఉపాధి కలదని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎన్.శివ సాయి కు మొదటి సంవత్సరం కళాశాలలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను గోల్డ్ మెడల్ అందజేయడం జరిగింది.విశ్వ లర్నింగ్ హైదరాబాద్, స్కిల్ టెక్ యాప్ వారి తోటి అవగాహన ఒప్పందం చేసుకొని మొబైల్ యాప్ ద్వారా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తద్వారా ట్రైనీ విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వచ్చే ఆన్లైన్ సిబిటి ఎగ్జామ్స్ కి ఇప్పటి నుంచే ప్రిపరేషన్ చేయడానికి చక్కని అవకాశమని ఈ సందర్భంగా తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ ఎండి సాజుద్దీన్, వివిధ విభాగాల ట్రైనింగ్ ఆఫీసర్స్ సుశీలదేవి, శేఖర్, ప్రవీణ్, అధ్యాపకేత్ర సిబ్బంది త్రివేణి, భరత్, శ్రీను విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా గురు విశ్వస్ఫూర్తి సత్సంగం - ఆసన ప్రాణాయామ ధ్యాన శిక్షణ





ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)

ఆధ్యాత్మిక విశ్వగురువు, వైజ్ఞానిక ఋషి, పూర్ణగురువులు శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి " స్ఫూర్తి సత్సంగం ", ఖమ్మం పట్టణం, %ఖీజ×% గోడౌన్స్ దగ్గరలోని, తారకరామ ఆటోనగర్, నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుంబూరు దయాకర్ రెడ్డి, డిప్యూటీ సర్జన్ డా. రామారావులు, ముఖ్య అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ హైటెక్ ప్రపంచంలో, శారీరక శ్రమ లేకపోవడం, అలాగే ఈ సెల్‌ఫోన్, కంప్యూటర్ల రాకతో మానసిక సమస్యలు మనిషి ఆరోగ్యాన్ని అన్ని రకాలుగా దెబ్బతీస్తున్నాయి. శారీరక రోగాలు, మానసిక అశాంతతో ఎందరో సతమత అవుతున్నారు. శరీరక ఆరోగ్యానికి యోగా, మానసిక పరివర్తనకు ధ్యానం, నేటి పరిస్థితులలో అత్యంత అవసరం అని, ఈ విషయంలో, గురు విశ్వస్ఫూర్తి వారు సూత్రీకరించిన ఈ ఆసన ప్రాణాయామ ధ్యాన సాధన ఎంతో ఉపయుక్తంగా ఉందని తుంబూరు దయాకర్ రెడ్డి నొక్కిచెప్పారు...మరొక అథిదిగా వచ్చేసిన డా. రామారావు ఉపన్యసిస్తూ, " మానవత్వం అడుగంటుతున్న నేటి సామాజిక పరిస్థితుల నుండి మానవ జాతిని సమూలంగా మార్చడానికి, ఆత్మీయ సమాజస్థామనే లక్ష్యంగా గురు విశ్వస్ఫూర్తి వారు వారి జీవితాన్ని త్యాగం చేసి, దశాబ్దాలుగా కృషి చేస్తున్నారని తెలియజేసారు. ఆధ్యాత్మికంగా ఒక అత్యున్నత స్థానానికి గురు విశ్వస్ఫూర్తి వారు చేరుకుని, ఆ స్థాయి నుండి వారు అందిస్తున్న జ్ఞాన సంపద ఒక రంగానికే పరిమితం కాకుండా, ఇటు భౌతికానికి, అటు ఆధ్యాత్మికానికి సంబంధించి, ఆత్మ పరమాత్మ స్థాయిలను కూడా స్పృశిస్తున్నారని తెలియజేసారు. రిటైర్డ్ టీచర్ శ్రీ గుంటి ప్రసాద్, గురు విశ్వస్ఫూర్తి వారు సూత్రీకరించిన ఆసన ప్రాణాయామ ధ్యాన సాధన యొక్క ప్రత్యేకతను తెలియజేస్తూ, అందరితో సాధన చేయించారు...ఈ కార్యక్రమంలో, నువ్వుల రవికుమార్, నువ్వుల సురేష్, కొంపెల్లి వెంకటేష్, కానుగుల రాధాకృష్ణ, జంగాల రవీంద్రబాబు, శ్రీమతి విష్ణుప్రియ, దీకుంట్ల అనంతారావు.. తదితరులు పాల్గొన్నారు...

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అట్టహసంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టి యు డబ్ల్యు జే (టి జే ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశ నిర్మాణం కోసం అనేకమంది త్యాగధనులు వారు చేసిన త్యాగాల ఫలితంగా నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా ఉందని, అటువంటి మహనీయులు చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు శెట్టి విజేత, ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, అశోక్, శ్రీధర్ శాస్త్రి, జిల్లా కమిటీ సభ్యులు, నగర నాయకులు వి. వెంకటకృష్ణారావు, వెంపటి నాయుడు, వి .సంతోష్, పానకాలరావు, పులి శ్రీను, రోజా, మందుల వెంకటేశ్వర్లు, తెలుగు ప్రభ శ్రీనివాస్, అప్పారావు, పి సి డబ్ల్యు నరేష్, తిరుపతిరావు, డీసీఎన్ శ్రీను, ఎస్ డి యాదగిరి, మురళి, నల్లమోతు శ్రీను, మోహన్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వసత్తక, సౌమ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం మనది

## -తుంబూరు దయాకర్ రెడ్డి

## -మంత్రి పొంగులేటి క్యాంప్ ఇంచార్జ్





ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్..

స్థానిక ఖమ్మం నగర బైపాస్ రోడ్డు లోగల తారకరామా ఆటోనగర్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై జాతీయ పతాకనావిష్కరించిన తుంబూరు దయాకర్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ లో రక్షణ మరియు వ్యవసాయ రంగాల తర్వాత కార్మిక రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. దేశ లౌకిక సౌమ్యవాద ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాం ప్రణమిల్లుతుందంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు సమానులేని రాజ్యాంగ హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన సూచించారు ఆటోనగర్ అభివృద్ధికి అప్పటి ఎంపీ ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలు తో అభివృద్ధికి పునాది వేసామని ఈ సహకారం మున్ముందు కూడా అంతే విధంగా తోడ్పాటు అందిస్తానని అయినా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తారకరామా కోపరేటివ్ అధ్యక్షుడు మహంకాళి మల్లికార్జునరావు, ఫోర్ వీల్స్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు కేసు గాని రవి, ఎస్ కే పాషా, కే శామేంద్ర రెడ్డి, సీతారాం రెడ్డి , గంగవరపు శ్రీనివాసరావు, గుజ్జుల వెంకట్ రెడ్డి, పగడం ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బేబీ స్వర్ణకుమారి,బాణాల లక్ష్మణ్, జొన్నల రవి, తారక రామఆటో నగర్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాడవాడలా గణతంత్ర దినోత్సవాలు



ఖమ్మం సూర్య ప్రతినిధి.

75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం డిసిసిబి ప్రధాన కార్యాలయం నందు జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన డిసిసిబి ముఖ్య కార్యనిర్వాహణాధికారి అబీద్ ఉర్ రహ్మాన్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం బ్యాంకు డైరెక్టర్లు రామ బ్రహ్మం, నూకల సైదులు , బ్యాంక్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 5వ డివిజన్ లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు భూక్య రమేష్ సెక్రటరీ మేకల వీరన్న నాయకులు దానయ్య తమ్మినేని వెంకటేశ్వరరావు యల్లంపల్లి హనుమంతరావు తమ్మినేని పాపారావు పంతంగి వెంకటేశ్వర్లు నరేష్ బెల్లి కొండల్ రావు వెంకటేశ్వర్లు సీతారాములు నాగేశ్వరరావు జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# షటిల్ పోటీలు



ఖమ్మం సూర్యప్రతినిధి

75 వ గణతంత్ర దినోత్సవ వేడుక కను పురస్కరించుకొని శుక్రవారం ఎలగందుల హరినాథ్ బాబు ఆధ్వర్యంలో ఖానాపురం లో షటిల్ టోర్నమెంట్స్ నిర్వహించడం జరిగింది.మొత్తం 20టీమ్స్ పాల్గొన్నాయి ఇందులో సురేష్ ,అలాఉద్దీన్ విజయం సాదించారు.. .రన్నెర్స్ గా నాగయ్య, సుధాకర్ ,తిప్పట్ల నరసింహారావు,వర్మ నిలిచారు వీరబాబు,శ్రీకాంత్ పాల్గొన్నారు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖానాపురం లో జండా పండగ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..

## హైస్కూల్‌లో డీఎస్‌ఆర్ టాలెంట్ హంట్

### -విజేతలకు బహుమతులు అందజేసిన ప్రతినిధులు....



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి (కారేపల్లి జనవరి 26) డీఎస్ఆర్ టాలెంట్ హంట్ 2024 లో భాగంగా ఎమర్జిన్ కంపెనీ, రైతు సేవా ఆగ్రోస్, న్యూ అదిత్యసాయి ఎంటర్ ప్రైజస్,సహస్ర ఎంటర్ ప్రైజస్ ఆధ్వర్యంలో కారేపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఆ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎమర్జిన్ పెస్టిసైడ్స్ కంపెనీ జోనల్ మేనేజర్ టీఎన్ చారి బహుమతులను శుక్రవారం అందజేశారు.విద్యార్థులతో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయటానికి డీఎస్ఆర్ టాలెంట్ హంట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు,రైతు సేవా ఆగ్రోస్ ప్రతినిధులు కాటేపల్లి నవీన్,కాటేపల్లి కార్తీక్,కాటేపల్లి సామ్రాట్,చిన్ని ప్రవీణ్ కుమార్ డిఎస్ఆర్ గ్రూప్ సభ్యులు జి.రవికుమార్,బి తరుణ్,ఉపేందర్, రాంబాబు, ప్రేమ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన జాతీయ జెండా

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ప్రభుత్వ కార్యాలయాల్లో కాలేజీ పాఠశాలలలో త్రివర్ణ పతాకం రెపరెప లాడింది. 75వ గణతంత్ర వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వ హించారు. గణతంత్ర దినోత్సవ సంద ర్భంగా ఎంఈఓ కార్యాలయంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య మువన్నెల జెండాని ఎగురవేశారు. పెనుబల్లి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఘంట ప్రతాప్ త్రివర్ణ ప్రతాకాన్ని ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి. శ్రీనివాస్, వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో సీఐ సిహెచ్ హనూక్, మహిళ సమైక్య కార్యాలయంలో నాగ పుల్లారావు, ఆర్%డ%బి కార్యాలయంలో డిఇ లు జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలకించి వందనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, తాసిల్దార్ గంటా ప్రతాప్, డి. శ్రీనివాసరావు, ఎంపీఓ వాల్మీకి కిషోర్, కార్యాలయాల ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలా జీవిత బీమాలో అవార్డు అందుకుంటున్న జూగుంట్ల రమాదేవి

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



జనవరి 26 ఖమ్మం నగరం తపాలా జీవిత బీమాలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జూగుంట్ల రమాదేవి శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపరిండెంట్ అధికారి బానోతు రవికుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. తపాలా శాఖలో వివిధ రకాల స్కీము పథకాలపై అత్యధిక ప్రతిభ కనబరిచిన వారికి తపాలా జీవిత బీమాలో అత్యధికంగా పాలసీలు సేకరించిన రమాదేవికి గౌరవప్రదంగా వేడుకల సందర్భంగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రవికుమార్ మాట్లాడుతూ తపాలా శాఖనగరాలు మండలాలతో పాటు గ్రామస్థాయిలో బ్రాంచ్ తపాలా కార్యాలయాలు ఉన్నాయని వాటిలో జీవిత బీమా లతో పాటు ఆడపిల్లలకు సుకన్య సం వృద్ధి మహిళాసం మాన్ ఆర్ డి షేవింగ్ బ్యాంకు ఖాతా టైం డిపాజిట్ కిసాన్ వికాస్ ఎంఐఎస్ ఇంకా అనేక రకములైన పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.ఈ వార్డు అందుకున్న రమాదేవిని పలువురు తపాలా ఉద్యోగులతో పాటు అధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్లు ఖమ్మం కిరణకుమార్ రెడ్డి, కొత్తగూడెం సంతోష్ ఎఫ్ ఆర్ఐ. పమ్మి వెంకటేశ్వరరావు ఉన్నారు.













**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.మధిర పట్టణములోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.అనంతరం పట్టణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు రిపబ్లిక్ డే సందర్భంగా మూడు రంగుల జెండాలు ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీస్ (సి ఐ) కార్యాలయంలో సీఐ వసంత కుమార్ జెండాలు ఎగరవేసి రిపబ్లిక్ డే ఉత్సవాలను జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మువ్వన్నెల జెండాలు ఎగురవేసి జనగణమన గీతాన్ని ఆలపించారు. మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజేష్ రిపబ్లిక్ డే సందర్భంగా జండా వందనం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ జెండాను ఆవిష్క రించి వందన సమర్పనచేసారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి జెండా వందనం చేశారు. బిజెపి కార్యాల యంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు రిపబ్లిక్ డే సందర్భంగా జెండాను ఎగరేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రఫీ మువ్వన్నెల జెండాను ఎగరవేసి జెండాకు వందనం సమర్పించారు. మధిర మున్సిపల్ లో జడ్జ్ కార్తీక్ రెడ్డి జెండాను ఎగరవేసి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయా పార్టీల, కార్యాలయాల నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



## కొమ్మినేపల్లి స్కూల్లో ఘనంగా రిపబ్లిక్ దినోత్సవం





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి కొమ్మినేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి జ్యోతి అధ్యక్షతన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరంఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈరోజు చాలా మంచి రోజని అన్నారు. ఎందరో మహానుభావులు పోరాడిభారత రాజ్యాంగాన్ని ఎంతో ప్రాధాన్యత గల రాజ్యాంగ గుర్తించా రని దాన్ని కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులు యువత పైన ఆధారపడి ఉన్నదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు బి రవికుమార్ ఉషారాణి రామప్రభ సర్పంచ్ మూడు దుర్గా జ్యోతి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## సియం గారేవంత్ రెడ్డిఅయినందుకు తిరుమలలో తలనీలా లిచ్చినభక్తుడు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ః**



సీఎం గా రేవంత్ రెడ్డి అయినందుకు మొక్కు తీర్చుకున్న వైరా సొసైటీ మాజీ డైరెక్టర్‌లిఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని సీఎం గా రేవంత్ రెడ్డి. ఎమ్మెల్యేగా రామ్ దాస్ నాయక్ గెలుపొందాలని రేవంత్ రెడ్డి వీరాభిమాని గొల్లేనపాడు గ్రామానికీ చెందినా వైరా సొసైటీ మాజీ డైరెక్టర్ ఆళ్ళ వెంకట్రావు శుక్రవారం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నీ దర్శించుకొని తలనీలాలిచ్చి మొక్కను తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా మాజీ సొసైటీ డైరెక్టర్ వెంకట్రావు మాట్లాడుతు రాష్ట్రంలో రాష్ట్ర సీఎం గా రేవంత్ రెడ్డి. ఎమ్మెల్యేగా రామ్ దాస్ నాయక్. గెలు పొందాలని మొక్కుకున్నానని అదే జరగటంతో తన మొక్కును తిరుమలలో తీర్చుకున్నారని అన్నాడు . అంతే కాకుండా ఫిబ్రవరిలో మేడారంలో, మార్చి లో షిర్డి లో కూడా తన మొక్కును చెల్లిస్తన్నని అన్నారు.తన మొక్కు తిరటంతో తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

## గణతంత్ర వజ్రోత్సవాల భారతావనికి నారాయణ విద్యార్థుల వందనం



**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్),**

గణతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించకుని విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఒలింపియాడ్ మరియు ఈ టెక్నో బ్రాంచీల విద్యార్థులు 75 మీటర్ల జాతీయ జెండాతో ఖమ్మం జిల్లా పరిషత్ సెంటర్ నుండి లకారం టాంక్ బండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి టాంక్ బండ్ లోని జాతీయ జెండా వద్ద మానవ హారం నిర్వచించారు.ఈ కార్యక్రమాన్ని నారాయణ విద్యా సంస్థల ఖమ్మం జిల్లా ఏ జి ఎం వేణు గోపాల్ జెడ్పీ సెంటర్ లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ముందు చూపుతో రూపకల్పన చేసిన రాజ్యాంగం నేటికీ 75 సంవత్సారాలు ఐన వజ్రోత్సవాలలో పాల్గొనటం చాలా గర్వంగా ఉందని, అంబేద్కర్ నిర్దేశించిన ఆశయాలను పాటించాలని తనను ఆదర్శంగా తీసుకోని తమ లక్ష్యాలను సాధించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సురేష్, అజయ్, కోఆర్డినేటర్స్ వినోద, పున్నం చందర్, జయ చంద్ర, కిషోర్, కిరణ్, సుందర్ రావు, సుష్మ, భవాని, శిరీష, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**



ముదిగొండ మండల కేంద్రంలోని పొంగులేటి క్యాంపు ఆఫీస్ ఇంచార్జ్ దేవరపల్లి అనంతరెడ్డి శుక్రవారం రోజున 75వ గణతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరించారు. దేవరపల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ ముదిగొండ మండల ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధు విద్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథి బాదావత్ శంకర్ నాయక్**








**వైరాసూర్యమేజర్ న్యూస్:** స్థానిక వైరా మధు విద్యాలయంలో 75వ గణతంత్రత్వ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది మొట్టమొదటిగా జాతీయ జెండా ఆవిష్కరణ మల్లంపాటి వీరభద్రరావు చేయటం జరిగినది తదాంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత మరియు ప్రధాన లను గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోడ్డు భద్రత ఉత్వాల లో భాగంగా వైరా శంకర్ నాయక్. హాజరయ్యారు తదంతరం వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం మరియు రోడ్డు భద్రత ప్రముఖత గురించి విద్యార్థిని విద్యార్థులుచే ప్రతి విద్యాలయం యొక్క ఉన్నతని కొనియాడారు ఘనత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల పోటీలు విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానత్వం శంకర్ నాయక్ గారి చేతుల మీదుగా చేయడం జరిగింది తదుపరి కార్యక్రమంలో మధు విద్యాలయం వ్యవస్థాపకులు మల్లంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ సర్వసత్తగా సామాన్య ప్రజాస్వామిక లౌకిక గణతంత్ర రాజ్యాంగాన్ని గురించి వివరించారు తదుపరి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్తం నిర్వహించడం జరిగింది ఏడుకొండలు ఉపాధ్యాయులు ఎం ప్రసాద్ రావు కరెస్పాండెంట్ మల్లంపాటి రంజిత్ కోశాధికారి నర్మదా కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు సి.బి.ఎస్సి ప్రధానో పాధ్యాయులు డి.వి.ఆర్ చారి ఎస్. రాజేంద్రప్రసాద్ సౌజన్య మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈద్గా స్థలం మంజూరు కు హామీ

### షాది ఖానా త్వరితగతిన పూర్తి చేపిస్తా

### వైరా ఎమ్మెల్యే రాందాస్





**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మున్సిపల్ పరిది నాల్గవ వార్డ్ లోని మసీదుకు కమిటి పిలుపు మేరకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటి సదర్లు సాదరంగాటోపీలతోస్వాగతంపలికి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మత పెద్దలు షేక్ సొందు సాహెబ్. సయ్యద్ అన్వర్. ఎమ్మెల్యేకు పలు సమస్యలతోవినతిపత్రంఅందించారు. షాది ఖానా మార్గమధ్యలో ఆగినందువల్ల అది త్వరగా పూర్తిచేసి ఇప్పించమని వైరా లో ఈద్గా స్థలం ఇప్పించమని. స్మశాన వాటికకు వెళ్లేందుకు రహదారి సిసి రోడ్ నిర్మించాలని కోరారు .దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరితగతిన పూర్తి చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమాజీ మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మెన్ బొర్రారాజశేఖర్.వైరామున్సిపల్ ఛైర్మెన్ సూతకాని జైపాల్. శీలంవెంటనర్సిరెడ్డి.పార్టీసీనియర్ నాయకులుపాలేటి నరసింహారావు. పొదిలహరినాద్. పమ్మిఅశోక్. బోళ్ళగంగారావు .రాంపుడిరోశయ్య, ముస్లిం మత పెద్దలు మసీదు కమిటీ బాధ్యతలు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలోఘనంగా గణతంత్రవేడుకలు

వైరాసూర్యమేజర్ న్యూస్: వైరా కేంద్రం లో గణతంత్ర వేడుకల ను ఘనంగా నిర్వహించారు గణతంత్ర వేడుకల సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు నియోజకవర్గ కేంద్రంలోని వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎగరవేశారు రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహోన్నత వ్యక్తి అని కొని ఆడారు భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించి గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు జనవరి 26 గణతంత్ర వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పులు ఊబిలోని కూరుకుపోయిందని విమర్శించారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్. మాజి మార్కుఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ వైరా కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి.టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు వైరా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పమ్మి అశోక్ పోదెల హరినాథ్. రాంపూడి రోషయ్య. పణితి సైదులు మీటపల్లి నాగి దార్నా రాజశేఖర్.పణితి శ్రీనివాసరావు. బోలా గంగారావు కట్ల సంతోష్ నంద్రు నాగరాజు బానోత్ లక్ష్మి భాయ్ కర్నాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ మండలం లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముదిగొండ మండల వ్యవసాయధికారి కార్యాలయల వద్ద ఏవో రాధ,జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపియం చిన్న వెంకటేశ్వర్లు, ఏఈ మౌనిక, జడ్పిటిసి దుర్గ, కొమ్మినేని రమేష్, స్వాతి,తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండ గ్రామంలో నూతనముగా నిర్మించనున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయం శంకుస్థాపన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తనయుడు మాలోతు విగ్నేష్ నాయక్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జిల్లా యువజన కార్యదర్శి గుగులోతు సర్దార్ బాబు, రాజారావు, ఈశ్వర్ నాయక్, రాముడు, గుగులోతు నాగేశ్వరావు,సాయి, రంజా, బద్రు, శరత్,తదితరులు పాల్గొన్నారు.



# సొసైటీ భాధ్యులు బాల బోయిన రమేష్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....** మండలంలోని జీళ్లచెరువు గ్రామ బీఆర్ఎస్ నాయకులు,గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు బాల బోయిన రమేష్ చేగొమ్మ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఏసీఎస్) లో స్టాఫ్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తూ 20 వేల రూపాయల వేతనం పొందుతూ అనేక అక్రమాలకు పాల్పడుతూ, రాజకీయాలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ యువజన సంఘం జిల్లా నాయకులు, సొసైటీ సంఘం సభ్యులయిన కొండపర్తి సురేష్, రెడ్డి మల్ల వెంకన్న, బత్తుల నాగేశ్వరరావు, డైరెక్టర్ ఆత్మకూరు వెంకన్న, బొల్లం నాగేశ్వరరావు తదితరులు ఆరోపించారు. శుక్రవారం నాడు చేగొమ్మ గ్రామంలో కొండపర్తి సురేష్ మాట్లాడుతూ.... ఒక పక్క బాల బోయిన రమేష్ ప్రజాప్రతినిగా కొనసాగుతూనే మరో పక్క ఉద్యోగం భాద్యతలు నిర్వహిస్తున్నారని ఇది చట్టరీత్యా నేరపూరిత చర్యగా అయన అభివర్ణించారు.ఈ విషయంపై విచారణ జరిపి అతనిపై తగిన చర్యతీసుకొని అనేక సంవత్సరాలనుండి అక్రమంగా పొందిన వేతనాన్ని అతని నుండి రికవరీ చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండపర్తి సురేష్ డిమాండ్ చేశారు. చేగొమ్మ సొసైటీలో బాల బోయిన రమేష్ కీలక పాత్ర పోషిస్తూ అనేక మంది రైతులను వేదించారని విమర్శించారు.చేగొమ్మ సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పార్టీ ఏజెంట్ గా పనిచేస్తు రాజకీయ వివక్ష చూపి అనేక విధాలుగా అన్నదాతలను ఇబ్బంధులకు గురిచేశారని,ఈ విషయంపై సొసైటీ చైర్మన్ ఇంటూరి శేఖర్ దుష్టికి తీసుకెళ్లినా ఏమి పట్టించుకోలేదని, పైగా రమేష్ ను సమర్థించటంతో అతను చెప్పిందే వేదంగా నడిచిందని అయన అన్నారు.అతని ఆధ్వర్యంలో చెగోమ్మ సొసైటీ నందు అనేక ఆర్థిక అవకతవకలు కూడా జరిగినట్లు, దీంతో అనేక మంది రైతులు కూడా నష్టపోయినట్లు గతంలో గుసగుసలు వినిపించయని, అయినా సొసైటీ యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరించటంతో ఈ విషయంలో తగిన న్యాయం జరగదని మౌనం వహించినట్లు కర్ణషోషగా వినికిడి జరిగిందని అన్నారు.ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వివరించాలని జిల్లా అధికారులను కోరారు. పలువురి రైతుల సమక్షంలో శుక్రవారం సొసైటీ కార్యాలంలో ఈ విషయంపై వాదోపవాదనలు చోటు చేసుకోవడం విశేషం. ఈ చేగమ్మ గ్రామ సర్పంచ్ రవణమ్మ వెంకన్న, ఉప సర్పంచ్ బత్తుల నాగేశ్వరరావు, పిఏసిఎస్ డైరెక్టర్ ఆత్మకూరి వెంకన్న, బొల్లం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు













**ఖమ్మం, (సూర్య బ్యూరో)** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రగతిపై ఆయన సందేశం ఇచ్చారు. పాఠశాలల విద్యార్థులచే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, వనజీవి రామయ్యలను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖలచే శకటాల ప్రదర్శనను ఆహుతులు ఆసక్తిగా తిలకించారు. ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, విద్యా శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, అటవీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, నీటిపారుదల, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ గురుకులాలు, పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ లు తమ శాఖల కార్యకలాపాలను ప్రదర్శిస్తూ స్టాళ్లు ఏర్పాటుచేయగా, కలెక్టర్, అతిథులు సందర్శించారు. గణతంత్ర వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్. జగ్జీవన్ కుమార్, న్యాయమూర్తులు, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజె(ఐజెయు) ఆధ్వర్యంలోఘనంగా ప్రెస్క్లబ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ, టియూడబ్ల్యూజె(ఐజెయు) నగర కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ పతాకాన్ని టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను, విల్నువల్ని కాపాడుకునేందుకు జర్నలిస్టుల తమ కలాలను కదిలించాలన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణు గోపాల్, సీనియర్ నాయకులు నర్వనేని వెంకట్రావ్, ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి నామా పురుషోత్తం, యూనియన్ సీనియర్ నాయకులు ఏగినాటి మాధవరావు, మోహిను ద్దీన్, ఏలూరి వేణు గోపాల్, తాళ్లూరి మురళీకృష్ణ, జిల్లా నాయకులు జనార్ధన్‌చారి మేడి రమేష్, కళ్యాణ్, పి.సత్యనారాయణ, రాజు, గార్ల సురేష్‌కుమార్, వెంకట్ రాజు, మధులత, జి. నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## కనకం శారద మృతి పట్ల పువ్వాడ, కురాకుల, పునుకొల్లు, భాగం ల సంతాపం





ఖమ్మం, (సూర్య బ్యూరో):తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ ఛైర్మన్, మాజీ డిసిసిబి డైరెక్టర్ కనకం జనార్ధన్ రావు సతీమణి కనకం శారద ( 75) తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఖమ్మం నగరంలో ని వారి స్వగృహంలో మృతి చెందారు. మృతిరాలికి ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆమె మృతి వార్త తెలియగానే సిపిఐ సీనియర్ నాయకులు, ఖమ్మం మాజీ శాసనసభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గం సభ్యులు శింగు నరసింహారావు, ఎస్ కే జానిమియా, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, నగర అధ్యక్షులు ఎం డి జావేద్ , సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తి గత సహచరుడు చిరుమామిళ్ళ రవికిరణ్ తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి బ్యాంక్ సీఈవో రహమాన్, బ్యాంక్ డైరెక్టర్లు రాంబ్రహ్మం, సైదులు, బ్యాంక్ జిఎం పద్మావతి, డిజిఎం ఉపేందర్ రావు, తెలంగాణ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం నాగేందర్, ప్రధాన కార్యదర్శి వి సురేందర్, జిల్లా అధ్యక్షులు ఎం రామస్వామి, జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ, ఓం ప్రకాష్, ఫాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ విప్పా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్ రెడ్డి, వై శ్రీనివాస్ రావు, డిసిఓ విజయనిర్మల, బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ నేతలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, బంధువులు, స్నేహితులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కనకం జనార్ధన్ రావు ను ఓదార్చి ధైర్యం కల్పించారు. శారద మృతి పట్ల సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# నూతన కలెక్టరేట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, (సూర్య బ్యూరో):75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత భారత దేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగిందని అన్నారు. కొత్తగా దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947 ఆగస్టు 28న డా. బాబా సాహెబ్ అంబెడ్కర్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి అతి పెద్ద రాజ్యాంగాన్ని లిఖించుకున్నామన్నారు. బ్రిటిష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దు చేస్తూ, జనవరి 26, 1950 నుండి నూతన రాజ్యాంగం అమలులోకి తెచ్చుకున్నామన్నారు.నాటినుండి భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో హక్కుగా పొందారని గుర్తు చేశారు. అర్హులు ప్రభుత్వ పథకాల లబ్ది పొందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం,(సూర్య బ్యూరో): రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.తొలుత స్థానిక 54 వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజులా నరేందర్ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సోజన్య,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాధు రమేష్ రెడ్డి,నల్లమల వెంకటేశ్వరరావు,కొత్త సీతారాములు, మానుకోండ రాధా కిషోర్,తాళ్లూరి హనుమంతరావు, వడ్డేబోయిన నరసింహారావు,తుంపాల కృష్ణ మోహన్,సేవాదళ్ గౌస్,యస్.కే అబ్దుల్ రెహ్మాన్,యర్రా బాల గంగాధర్ తిలక్, కల్వకుంట్ల గోపాల్,హుస్సేన్,తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 28న అక్షరాలతోవ 6వ వార్షికోత్సవం



ఖమ్మం,(సూర్య బ్యూరో ):రెండు తెలుగు రాష్ట్రాల్లో సాహిత్య రంగంలో ప్రఖ్యాతిగాంచిన అక్షరాలతోవ సాహిత్య సంస్థ ఆరో వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 28న ఆదివారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్ ప్రాంగణంలో జరుగుతాయని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులు పొందిన కథలతోనూ, వారం వారం నిర్వహించిన పోటీల్లో ఎంపికైన కవితలతో కలిపి ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం కథల, కవితల విజేతలకు అక్షరాలతోవ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ విద్యావేత్త, కవి మువ్వా శ్రీనివాసరావు, పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి),రిక్కాబజార్ హైస్కూల్ హెచ్ఎం వి.శాంత, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద, రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్వి నాగేందర్ కుమార్, ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, ప్రముఖ కవులు రౌతు రవి, లెనిన్ శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు సాహితీ అభిమానులు, పోషకులు, కవులు, రచయితలు అందరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకున్న టీడీపీ శ్రేణులు

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్



జనవరి 26 ఖమ్మం నగరం తెలుగుదేశంపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం హజరై మహాత్మ గాంధీ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మువ్వన్నెల జెండాను ఎగురవేసారు. కార్యాలయంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్యం పొందిన తరువాత దేశాన్ని ఆధిపత్యం నుండి గణతంత్ర రాజ్యంగా మార్చడానికి భారత ప్రభుత్వ చట్టం భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుండి అమల్లోకి వచ్చింది. అందుకే 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు స్వాతంత్ర్య ఉద్యమంలో అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కార్యకర్తలకు వివరించారు, తెలుగుదేశంపార్టీ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించవలసి పాత్రపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు, తదుపరి డాక్టర్ రామనాధం ను నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, చుండూరు రాజరాజేశ్వరి, మందపల్లి కోటేశ్వరరావు, ఉప్పర్ల వెంకటేశ్వర్లు, పారుపల్లి సురేష్, మీగడ రామారావు, గడిపూడి వెంకటేశ్వర్లు, దామా శ్రీనివాస్, పాలడుగు క్రిష్ణప్రసాద్, సామినేని లక్ష్మి నారాయణ, బివి. రాఘవులు, చంద్ర రవి, నల్ల మోతు సత్యనారాయణ, చావా కోటేశ్వరరావు, చావా రామారావు, నల్లమల్ల శ్రీనివాస్, బిక్షపతి, రాజు, వెంకన్న, తప్పెట భాస్కర్, కర్ణాటి అశ్వనీ కుమార్, దొడ్డా క్రిష్ణయ్య , చావా అజయ్ , బొడేపూడి రవి , వాసిరెడ్డి భాస్కరరావు, బొల్లికొండ హనుమంతు, సర్ది రామ్మోహన్ రావు, పొదిల భూపతి, ఆత్కూరి నరేష్ , కోనేరు రాణి , మీరా, మదార్, సంద్ర సైదయ్యా , బంకా విజయ్, గుండెల మనోజ్, తాళ్లూరి నారాయణరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి పౌర సన్మానం....

చింతకాని సూర్య మేజర్ న్యూస్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తొలిసారిగా మండలానికి విచ్చేస్తున్న సందర్భంగా చింతకాని మండల పార్టీ ఆధ్వర్యంలో 27వ తారీఖున జరగబోయే పౌర సన్మాన కార్యక్రమ సభా వేదిక ఏర్పాటు లో భాగంగా అక్కడ జరిగే పనులను కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ నాయకులు అనుబంధం సంఘాల అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరపాటి కిషోర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మజీద్ మాజీ సర్పంచ్ బండి సైదేశ్వర రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు మనోహర్ బాబు పిఎసిఎస్ అధ్యక్షుడు కొండపల్లి శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న పెను ప్రమాదం....

## -గతంలో పలుమార్లు ప్రమాదాలకు గురి అయిన వాహనదారులు....

## -శిథిలావస్థలో ఉన్న దసరి బంధం బ్రిడ్జి పట్టించుకోని అధికారులు.......



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

మండల కేంద్రంలోని చింతకాని నుండి కొనిజర్ల వెళ్లే దారి మార్గంలో దసరి బంధం బ్రిడ్జి శిథిలావస్థకి చేరి ఆబ్రిడ్జి గుంతల మయమయింది దీని ద్వారా రాత్రి సమయంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మండల ప్రజలు అన్నారు ఖమ్మం జిల్లాలో వాగులు వంకలపై నిర్మించిన నిర్మాణాలు నిర్లక్ష్యానికి వారదులుగా నిలిచాయి శిథిలావస్థకు చేరిన దసరి బంధం బ్రిడ్జిపై వ్యవసాయదారులు ప్రజలు వాహనదారులు గత్యంతరం లేక ఈ దారి మార్గం నుండే ప్రయాణిస్తున్నారు చిన్నపాటి వర్షానికి వాగుల వద్ద నీటి ప్రవాహానికి రాకపోకలు సంభవిస్తున్నాయి అడుగుకొక గుంత రాళ్లు తేలిన ఎగుడు దిగుడుగా మారిన రోడ్లువాహన దారులను భయపెడుతున్నాయి రోడ్ల గురించి పట్టించుకునే వారే లేరు ఈ గుంతల రోడ్లలో నరకంగా మారిన ప్రయాణాలు రెండు దశాబ్దాలుగా రోడ్లపై తట్టెడు మట్టి వేసిన వారే లేకపోవడంతో వాహనదారులను రోడ్లు వణికిస్తున్నాయి...అధికారులు ప్రజాప్రతినిధులు నిత్యం ఆరోడ్డు ద్వారా తిరుగుతూనే ఉంటారు కానీ ఎవరూ పట్టించుకోకపోవడం గమనార్హం మారింది జరగరానిది ఏదైనా ప్రాణ నష్టం జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు అధికారులు ప్రజా ప్రతినిధులు తాత్కాలికంగా పరిశీలనను జరిపి చేతులు దులుపుకుంటున్నారు అలాకాకుండా శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపాలని.. వాహనదారులు వ్యవసాయదారులు స్థానికులు కోరారు.....

# రిపబ్లిక్ డే సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ జిల్లా పి.ఓ ఎన్. శ్రీనివాసరావు కు కలెక్టర్ ప్రశంస పత్రం

## -ఎస్ఆర్ & బిజిఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి ఏంంఖమ్మం



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

జనవరి 26 ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ఆర్ & బిజిఎన్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ పిఓ గా విశిష్ట సేవలందించిన ఎన్.శ్రీనివాసరావు ను గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం నాడు కలెక్టర్ వి.పి.గౌతం ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈసందర్భంగా కళాశాలప్రిన్సిపాల్డా.జాకిరుల్లా అధ్యాపకులు అభినందించారు

# గణంగా గణతంత్ర వేడుక..

## -విద్యార్థులకు బహుమతులు ప్రధానం..

కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)...



75వ గణతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రవేట్ సెక్టార్లలతో పాటు అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో గణంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు మండలపరిష్యత్, తహాశీల్దార్ కార్యాలయాలలో మువెన్నెల జెండాను ఎంపీడీఓ కె.మహాలక్ష్మి, తహాశీల్దార్ తఫజుల్ హుస్సేన్ ఆవిష్కరించారు. మూవ్వెన్నెల పథకానికి సెల్యూట్ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. గణతంత్ర వేడుక సందర్భంగా తనికెళ్ల,కొణిజర్ల,పెద్దగోపతి,పెద్దమునగాల ,సింగరాయపాలెం గ్రామాలలో సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, పెద్దల సహకారంతో ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గేమ్స్,స్పోర్ట్స్ నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రధమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు కన్సోలెషన్ ప్రైజెలు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..స్వాతంత్రం కోసం కీలక పాత్ర పోషించి ఆనాడు జరిగిన యుద్ధ పోరాటంలో పాల్గొన్న మహానుభావుల ప్రాణత్యాగం వల్ల స్వతంత్ర%శీ% వచ్చిందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి గోసు.మధు,ఎంపిఓ ప్రభాకర్ రెడ్డి,పి ఆర్ ఏఈ రమేష్,ప్రధానోపాధ్యాయులు,సర్పంచులు సూరంపల్లి. రామారావు,చల్లా. మోహన్ రావు,పరికపల్లి .శ్రీను,దానేలు, దొడ్డపునేని .జ్యోతి,జిల్లా. మహేష్,కమటాల. రేణుక,అబ్దుల్ బీ,మాజీ ఎంపిపి ఎర్ర.బాబు,టిడిపి అధ్యక్షులుతాత.సుధాకర్ రావు, మౌలానా,సామాజిక సేవ కార్యకర్తలు పోట్లపల్లి. వెంకన్న,పసుమర్తి. శ్రీనివాసరావు,పగడాల. నగేష్,దేరంగుల. లక్ష్మయ్య,జిల్లా. మహేష్,సవల్ల .నాగేశ్వరావు,ఆది,కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా పనిచేసిన వ్యక్తి గ్రామ సర్పంచ్

## -ఆదాయం లేకున్నా....అభివృద్ధి పనులు ఆపలేదు

## -కొత్తకొత్తూరు పంచాయతీ సభలో ఎంపీడీఓ జమలారెడ్డి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



పంచాయతీ చిన్నదైనప్పటికీ ఆదాయం లేకున్నా... ప్రభుత్వం ఆదేశించిన అభివృద్ధి పనులను ఆపకుండా చేసిన సర్పంచ్ రాధాకృష్ణ ఆదర్శంగా నిలిచారని ఎంపీడీఓ కె.జమాలరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మండలం లోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆదాయం పెద్దగా లేనప్పటికీ సర్పంచ్ నిత్యం గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని అన్నారు. ప్రభుత్వం చూచించిన ప్రతీ పని ని అనుకున్న సమయంలో చేసి మా అందరికి సహకరించారని అన్నారు. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం నిత్యం ప్రభుత్వ కార్యాలయాల వెంట తిరిగి పనులు చేయించేవారని ప్రశంసించారు. మండల అధికారులను ఒకే వేదిక పైకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సన్మానం తమకు కాదని... అధికారులకు సహకరించిన సర్పంచ్ వల్లాల రాధాకృష్ణకు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో అన్నారు. రాధాకృష్ణ మాట్లాడుతూ తన పాలకవర్గంకు ఐదేళ్లు పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అన్ని శాఖల అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డి ఈఈ ఓం ప్రకాష్, మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, విద్యుత్ ఏఈ రామారావు, పి ఆర్ ఏఈ ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు, ఈజీఎస్ ఏపీవో సునీతలతో పాటు వివిధ శాఖల అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు చెరువు స్వర్ణ, వెన్నపూసల సీతారాములు, పగర్తి సుధాకర్,దేవరశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం నిత్యం ప్రభుత్వ కార్యాలయాల వెంట తిరిగి పనులు చేయించారని ప్రశంసించారు.



# తునికాకు టెండర్లు నిర్వహించాలి.

**-సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ.**



గుండాల,సూర్య (మేజర్ న్యూస్)- ఆదివాసి గిరిజనులు రెండవ పంటగా భావించే తునికాకు సేకరణ టెండర్లను ప్రభుత్వం వెంటనే నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సరైన సమయంలో టెండర్లు నిర్వహించినట్లయితే ఆదివాసి గిరిజనులకు రెండవ పంటగా భావించే తునికాకు సేకరణ వల్ల ప్రజలకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే తునికాకు టెండర్లు నిర్వహించాలని లేని ఎడల ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకులు గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ఎంపీపీ ముక్తి సత్యం, జడ్పిటిసి వాగబోయిన రామక్క, ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, అర్రెమ్ నరేష్, యాసారపు వెంకన్న, వీసం కృష్ణ, బానోతు లాలు, గడ్డం లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 75వ,ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



**-జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే వెంకట్రావు**

భద్రాచలం,సూర్య (మేజర్‌న్యూస్) - 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చర్ల రోడ్డులో గల నూతన కార్యాలయ%శీ% ను ఎమ్మెల్యే సతీ సమేతంగా వారి చేతుల మీదగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా అర్చకుల చేత నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. 75 వ గణతంత్ర దినోత్సవము సందర్భంగా క్యాంపు కార్యాలయం ఆవరణలో జాతీయ నాయకుల ఫోటోలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులు, మిఠాయిలు ఒకరికొకరికి తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లౌకిక ప్రజాస్వామ్య దేశములో ప్రపంచంలోనే మొదటి స్థానంలో భారతదేశం నేడు నిలబడిందన్నారు. స్వతంత్రం పొందిన భారతదేశ ప్రజలందరికీ సమాన హక్కును కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించుకొని జనవరి 26వ తారీకు నుండి పూర్తిస్థాయిలో స్వయం పాలనను ఏర్పాటు చేస్తుందని తద్వారా 26 జనవరి నుండి స్వతంత్ర పూర్తిస్థాయిలో అమలుకు వచ్చిందని ఆయన తెలిపారు. ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితమే భారత దేశానికి పూర్తి గా స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. కనుక స్వేచ్ఛగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటు దేశములో స్వేచ్ఛగా తిరగగలుగుతున్నామని తెలిపారు. ఎప్పుడు మనం వారి త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో రాజ్యాంగం చట్టబద్ధత కల్పించిన రోజుగా ఆయన తెలియజేశారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలుఅని మహాత్మా గాంధీ కలలుగన్న ఆశయాలకుఅనుగుణంగా పట్టణ ,పల్లెల అభివృద్ధిచేసి ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేయాలని, విద్య వైద్య రంగాలలో ఏజెన్సీ ప్రాంత వెనుకబడి ఉందని, సాగు, త్రాగునీరు తోపాటు కరెంటు ఆరోగ్యపరంగా ఏజెన్సీ ప్రాంతాలలో సబ్ సెంటర్ లను ఏర్పాటు చేసి వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వము కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్, ఆకోజు సునీల్, తిరుపతి రావు, భద్రాచల నియోజకవర్గం 5 మండలాల అధ్యక్ష కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్‌పి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ప్రజలకు,పోలీస్ అధికారులు సిబ్బందికి శుభాకాంక్షలు....**

**- భద్రాచలం అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పరితోష్ పంకజ్**





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):-75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం నందు అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పరి తోష్ పంకజ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ప్రజలకు, పోలీస్ అధికారులకు,సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు మనమంతా స్వేచ్ఛావాయువులను పీలుస్తూ నేడు 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని,కావునా వారిని ఎప్పుడూ మనం వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు.వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం పారదర్శకతతో ధనిక,పేద తేడా లేకుండా విధులనునిర్వర్తించాలని,అందరినీ సమానంగా చూసి సమన్వయం అందించి ప్రజల్లో పోలీస్ శాఖకు మంచి పేరు సాధించాలని సూచించారు.తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీసు వ్యవస్థ గా మంచి గుర్తింపు ఉంది దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సాంకేతికతను అలవర్చుకోవాలని తెలిపారు.ప్రతి ఉద్యోగి బాధ్యతతో సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ సిఐ నాగరాజు రెడ్డి, భద్రాచలం ఎస్ఐలు మధు ప్రసాద్, వి ఎన్ రావు, విజయలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఇల్లందు పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరం కనకయ్య తన క్యాంపు కార్యాలయంలో జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు పరిచిన రోజులు మనం అందరం గుర్తు చేసుకుని వేడుకలు జరుపుకోవడం ఆనందనియమని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల అందరికీ 75 గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ%ఎ%దానియల్ పులి సైదులు, పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, బంకు శీను,సూర్యం, జాఫర్, 22వ వార్డు కౌన్సిలర్ అంకె పాక నవీన్, కుమార్, మహిళా సంఘ నాయకులు స్వరూప, మేదరి నిర్మల, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కోర్టు కార్యాలయంలో మెజిస్ట్రేట్ కార్తిక రెడ్డి, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకన్న, తాసిల్దార్ కోట రవికుమార్, ఎంపిడిఓ బాలరాజు, 4వ వార్డుల్లో అక్తర్,7వ వార్డుల్లో పులిగల్ల మాధవ్, సిపిఐ ఆఫీస్ లో ఏపూరి బ్రహ్మం లు ఆవిష్కరించారు.





# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణవేణి, పోలీస్ స్టేషన్లో సీఐ ఇంద్రసేనారెడ్డి, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో వీరబాబు, సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్రావు, పలు ప్రభుత్వ పాఠశాలలో, కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ప్రాజెక్ట్ అధికారి ప్రహల్లాద, పార్టీ కార్యాలయంలో పంచాయతీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పలు పంచాయతీలకు చెందిన ఉత్తమ వర్కర్లకు ప్రశంస పత్రాలను ఎంపీడీవో, ఎంపీవో గాంధీ ,వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ ,స్థానిక సర్పంచ్ లు చేతులమీదుగా అందజేశారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ సొసైటీ ఆఫీసులో,జిల్లా సహకార బ్యాంక్ నందు జెండా ఆవిష్కరణ లలో పాల్గొన్న పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ ,ఉమ్మడి జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ లక్కినేని సురేందర్ రావు , సొసైటీ సీఈఓ , డైరెక్టర్లు, నాయకులు గుడిపూడి సత్యనారాయణ , మోహన్ రావు , ఆకారపు స్వప్న, శ్రీనివాసరావు, భూక్య చంద్రకళ, బానోతు ఇస్తారి , భుక్య బాలాజీ , చీమల సత్యనారాయణ, చీమల రాములు, చీమల లక్ష్మీనారాయణ, ధరావత్ కిషన్ , రవీందర్, సిపిఐ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు. గుగులోతు రామచందర్, సహాయ కార్యదర్శులు గుగులోతు శ్రీను.వాసం భద్రయ్య. ఏఐటీయూసీ మండల నాయకులు అయిత శ్రీరాములు. బానోతు వీరన్న. తేజావత్ మధు. తేజావత్ లక్ష్మణ్. వాసం నరేందర్. జాటోత్ భోజ్య. బానోత్ చందర్. వాంకుడోత్ లక్ష్మణ్. గుగులోతు సోనీ. లకావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఏపూరి బ్రహ్మన్ని పరామర్శించిన కోరం కనకయ్య.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు పాత బస్టాండ్ టీ సెంటర్లో కలిసిన సిపిఐ సీనియర్ నాయకుడు ఏపూరి బ్రహ్మం ఆరోగ్య పరిస్థితి ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఒక సామాన్య వ్యక్తి లాగా అందరితో కలిసి టీ తాగుతూ సరదాగా పలువురితో ముచ్చటించడం తో ఆయన నిరాడం భరత్వాన్ని తెలియజేస్తుందని పలువురు ముచ్చటించుకున్నారు. ఎమ్మెల్యే కోరం వెంట ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బడుగు సాంబ మూర్తి, సదానందం, 1వ వార్డ్ కౌన్సిలర్ వార రవి, ఎర్ర ఈశ్వర్, మాదారమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీకి పట్టం కట్టిన కలెక్టర్





**–కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎంపీఓ.**
**– ప్రశంస పత్రం అందుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్న అధికారి.**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పినపాక మండలంలో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె.వెంకటేశ్వరరావుకు ఉత్తమ ప్రశంసా పత్రం వరించింది.పినపాక మండలంలో అనేక సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో ప్రత్యేక చొరవతో, ఉన్నత అధికారుల సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా,ఎస్పి రోహిత్ రాజ్ ఐపిఎస్ చేతుల మీదగా ప్రశంసా పత్రంను అందుకున్నారు.ఈ సందర్భంగా సూర్య దినపత్రిక చరవాణిలో ఎంపిఓ కె. వెంకటేశ్వరరావు ను సంప్రదించగా వారు ఆప్యాయంగా మాట్లాడుతూ... 75 వ గణతంత్ర వేడుకల సందర్భంగా 2024 సంవత్సరంలో ఉత్తమ ప్రశంస పత్రం అందుకోవడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ ప్రశంసా పత్రం అందుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని,తాను మండలంలో చేస్తున్న ప్రజా సేవ గుర్తించి జిల్లా కలెక్టర్ నాకు ఉత్తమ అధికారిగా అవార్డు అందించడం చాలా సంతోషంగా ఉందనీ, పినపాక మండలంలో అభివృద్ధి పనుల్లో అవకతవకలను జరిగితే ఎంతటి వారినైనా వదిలిపెట్టి సమస్య లేదని అన్నారు. ప్రజలకు రానున్న రోజుల్లో ప్రజా సేవకి, ప్రజా సంక్షేమానికే పూర్తి సహకారం ఉంటుందని, బయ్యారం క్రాస్ రోడ్ లో ప్రయాణికులు,వివిధ పనులపై మండల కేంద్రానికి వచ్చే ప్రజలు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం గమనించామని, త్వరలోనే టాయిలెట్స్ కట్టిస్తామని అన్నారు. స్థానికంగా ఉపాధి పొందుతున్న ఆటో డ్రైవర్లు ఆటో స్టాండ్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, వారికి కూడా ఆటో స్టాండ్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. క్రాస్ రోడ్ లో చిరు వ్యాపారులకు లైసెన్సులు కల్పించి వారి వ్యాపారానికి లోన్లు తీసుకునే విధంగా సహకారం అందిస్తూ, వారు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ప్రణాళికల రూపొందిస్తామన్నారు.తన విధుల పట్ల బాధ్యతగా పనిచేస్తున్నా అని, ఉత్తమ మైన సేవలు ప్రజలకు అందజేయడమే తన లక్ష్యం అని తెలియజేశారు.

## తెలంగాణ భవన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్థాపించిన తెలంగాణ భవన్ లో టిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ పథకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు రోజును ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని, రాజ్యాంగానికి అనుగుణంగా అందరూ పనిచేయాలని ఆయన సూచించారు. ఇందులో పొందుపరిచిన అంశాలన్నీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు పి.వి కృష్ణారావు, కోటగిరి, శంకర్, రాజు, రేఖ రవిశంకర్, ఎండి.మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల సర్పంచుకు ఘన సన్మానం.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ఉప సర్పంచ్ మానాల ఉపేందర్ ను గుండాల జడ్పిటిసి వాగబోయిన రామక్క, ఎంపీపీ ముక్తిసత్యం, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పలు పార్టీల నాయకులు, ప్రజలు శుక్రవారం గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

**– తహసీల్దార్ వీరభద్రప్రసాద్**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పినపాక తాసిల్దార్ కార్యాలయంలో వీరభద్ర ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్, రైతు వేదిక వద్ద ఏవో వెంకటేశ్వర్లు, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో తేజస్విని, వెలుగు కార్యాలయం వద్ద ఏపీవో జ్యోతి, పోలీస్ శాఖ కార్యాలయంలో సీఐ శివప్రసాద్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ కావ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దుర్గ భవాని, శృతి, అన్ని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో, కార్యాలయాల్లో నందు 75 వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర భద్ర ప్రసాద్, పలువురు అధికారులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు.నియోజకవర్గ ప్రజలకు 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.



## టీఎన్జీవో అధ్యక్షులు డెక్క ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – టీఎన్జీవో భద్రాచలం డివిజన్ అధ్యక్షులు డెక్క నరసింహారావు ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిఎన్జీవో ప్రెసిడెంట్ డేక్క నరసింహారావు , అసోసియేట్ అధ్యక్షులు కటుకూరి నాగభూషణం తో కలసి 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక టీఎన్జీవోస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ, ఎందరో త్యాగదనుల ఫలితంగానే ఆనాడు భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, అట్టి మహానుభావులను గుర్తు చేసుకోవాలని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎందరో జాతీయ నాయకుల ప్రాణ త్యాగాల ఫలితమే ఈరోజు స్వతంత్రముగా జీవిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్త బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా పూర్తి హక్కులు కల్పించిన రోజుగా ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ గగ్గురి బాలకృష్ణ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల విరోచిత పోరాట ఫలితంగా భారతదేశంకు స్వాతంత్రం సిద్ధించిందని, అట్టి భారతదేశానికి దశ దిశ ఒక దిక్సూచి ఈ రాజ్యాంగమని, దీన్ని మన భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటుందని తెలియజేస్తూ, ప్రతి ఒక్క భారతీయ పౌరుడు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ రసింహారావు జిల్లా నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాదిక్ పాషా, గాంధీ లింగమూర్తి పుల్లారావు బాలకృష్ణ వెంకట నరసయ్య దేవిద్రాజ్ అంజిబాబు అపర్ణ విజయ కుమారి శ్రీదేవి అన్వర్ నాగేశ్వరరావు వెంకటేష్ భాస్కర్ ,వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్): 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల పురస్కరించుకొని టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసందిస్తాయని అన్నారు.ఈ క్రికెట్ పోటీల్లో పోలీస్ టీం రాణించింది. టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, టేకులపల్లి బోడు ఎస్సైలు రమణారెడ్డి, రంజిత్, సుధాకర్, కానిస్టేబుల్ పాషా లు రాణించారు. ప్రెస్ క్లబ్ టీం లో బానోత్ దస్రు, సర్వేశ్, శేషయ్య, కార్తీక్, శ్రావణ్, జయంత్, ప్రశాంతులు రాణించారు. పోలీస్ టీంకు కెప్టెన్ గా సిఐ ఇంద్రసేనారెడ్డి, ప్రెస్ క్లబ్ టీంకు శ్రావణ్ వ్యవహరించగా మేన్ ఆఫ్ ది మ్యాచ్ పోలీస్ టీం కెప్టెన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రమణారెడ్డిలకు దక్కింది. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై రమణారెడ్డి, బోడు ఎస్సై రంజిత్ కుమార్, ఆర్ఎస్ఐ సుధాకర్, పోలీస్ సిబ్బంది, ప్రెస్ సభ్యులు పాష , శ్రావణ్, ప్రశాంత్ ,రాధాకృష్ణ ,పాపారావు, శ్రీను ,వినోద్, రాము, దస్రు తదితరులు పాల్గొన్నారు.



# సమరయోధుల త్యాగాలకు సార్థకత చేకూరుద్దాం



**-జాతీయ జెండా ఎగరవేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – భారత రాజ్యాంగ రూపకల్పన జరిగి 75 ఏళ్లు గడిచినా దేశంలో పేదరికం ఇంకా శాశ్వతంగా నిర్మూలన జరగలేదని, పేదవాడి బతుకులు మార్చేందుకు నాయకులు పోరాడగలిగినప్పుడే మహనీయులు తెచ్చిన స్వాతంత్రానికి సార్థకత చేకూరుతుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. గణతంత్ర వేడుకలలో భాగంగా కొత్తగూడెంలో నియోజకవర్గంలోని పలుచోట్ల జెండా ఉత్సవాలలో పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెల్లదొరల రాజ్యమేలుతున్న కాలంలో స్వతంత్రం కోసం పోరాడి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. తరువాత కాలంలో దేశాభ్యున్నతి కోసం తమ పార్టీ ఎంతగానో పాటుపడిందన్నారు. కాంగ్రెస్ చేసిన పోరాటం వల్లనే ఈ రోజున అందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని వెల్లడించారు. రాజ్యాంగాన్ని రూపొందించడంలో తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులు చేసిన కృషి మరువలేనిదన్నారు. జాతిపిత మహాత్మా గాంధీతో కలిసి స్వాతంత్ర పోరాటంలో పాలుపంచుకోవడమే కాకుండా, రాజ్యాంగాన్ని రూపొందించిన తర్వాత ప్రధానలుగా దేశాన్ని ఒక విజన్ వైపు నడిపించిన ఘనత పండిత్ జవహర్లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ లకు దక్కుతుందన్నారు. ప్రజాస్వామ్యానికి లోబడి పని చేసే పార్టీగా కాంగ్రెస్ పార్టీ నేటికీ కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపైనే ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టిందని, అదే అడుగుజాడలో నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుము చౌదరి, నాగేంద్ర త్రివేది, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోటదేవి ప్రసన్న, టీజెఎస్ అధికార ప్రతినిధి శివప్రసాద్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాస్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి కరీమ్ పాషా, జిల్లా మైనారిటీ కార్యదర్శి గౌస్ పాషా, లక్ష్మీదేవి పల్లి మండల మైనార్టీ అధ్యక్షులు అయూభ్ ఖాన్, ఐఎన్టియూసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు యండి రజాక్, బీసీ నాయకులు కనకరాజు, వెంకటేష్, పూనమ్ శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెదబాబ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే శివప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేసారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించుకున్న దేశంగా భారత్ కీర్తి గడించిందని, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తించబడి, భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసి, స్వాతంత్ర సమరయోధుల పోరాట కృషి ఫలితంగా గణతంత్ర రాజ్యాంగ ఆవిర్భవించిందన్నారు. మహాత్ములు కలలుగన్న దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువ తరం, యువ శక్తి అఖండ భారత్ గా తీర్చిదిద్దే కార్యోన్ముఖులుగా కావాలని కోరారు. అనంతరం స్వీట్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటప్పయ్య , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదో వార్డులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– పాల్గొన్న కౌన్సిలర్ మునిగడప పద్మ**



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)– గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం మున్సిపాలిటీ పదో వార్డులో లక్ష్మీ టాక్స్ ఏరియాలో మరియు అంగన్వాడి సెంటర్లలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ త్రివర్ణ పథకాన్ని అవార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ఆవిష్కరించారు. అంగన్వాడి సెంటర్ లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అమలు చేసుకున్న రోజునే గణతంత్ర దినోత్సవంగా వేడుకలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తోటి వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలగకుండా ,మన స్వేచ్ఛను ఉపయోగించుకోవాలని తద్వారా భారత రాజ్యాంగం ఔనత్యతను కాపాడేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, నాయకులు కామ్ పెల్లి దుర్గయ్య, భరత్, రాధాకృష్ణ, అజరయ్య పరిపూర్ణ చారి, నర్సింగరావు, రాజ్ కుమార్ సన్నీ, ఏడుకొండలు, రాజు, భారతక్క, నాగరాజు, సుభానాలి, రాజమల్లు, అంగన్వాడీ టీచర్స్ సరోజా షహనాజ్ బేగం, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## వాణి ఐటిఐ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– వాణి ఐటిఐ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ జెండాను ఆవిష్కరించగా కళాశాలకు విశిష్ట అతిథిగా విచ్చేసిన బి.సతీష్ కుమార్, టెక్ మహీంద్రా, హైదరాబాద్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటిఐ ఇండస్ట్రీ అనుసంధానంలో తన వంతు సహాయ సహకారాలు ఐటిఐకి అందిస్తానని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ప్రతి విద్యార్థిని విద్యార్థి క్యాంపస్ ప్లేస్మెంట్ కొరకు అవసరమైన టెక్నికల్ స్కిల్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి సాజుద్దీన్ మాట్లాడుతూ ఐటిఐ తర్వాత అప్రెంటిషిప్ పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు గవర్నమెంట్ కొలువులలో బీహెచ్ఈఎల్, కేటీపీఎస్, ఎన్టిపిసి, సింగరేణి, రైల్వే, టి.ఎస్.ఆర్.టి.సి తదితర ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర రంగాలలో ఉద్యోగ ఉపాధి కలదని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎన్.శివ సాయి కు మొదటి సంవత్సరం కళాశాలలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను గోల్డ్ మెడల్ అందజేయడం జరిగింది.విశ్వ లర్నింగ్ హైదరాబాద్, స్కిల్ టెక్ యాప్ వారి తోటి అవగాహన ఒప్పందం చేసుకొని మొబైల్ యాప్ ద్వారా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తద్వారా ట్రైనీ విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వచ్చే ఆన్లైన్ సిబిటి ఎగ్జామ్స్ కి ఇప్పటి నుంచే ప్రిపరేషన్ చేయడానికి చక్కని అవకాశమని ఈ సందర్భంగా తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ ఎండి సాజుద్దీన్, వివిధ విభాగాల ట్రైనింగ్ ఆఫీసర్స్ సుశీలదేవి, శేఖర్, ప్రవీణ్, అధ్యాపకేత్ర సిబ్బంది త్రివేణి, భరత్, శ్రీను, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడు

**-ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పౌల్ రాజు.**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడని జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ అన్నారు.75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఉన్న రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం పై పేరుకపోయిన దుమ్ము ,ధూళి శుభ్రపరచి పూలదండలతో మాల మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు గణం గా నివాళులు అర్పించారు. అనంతరం, అల్లాడిపోల్ రాజు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా భారత దేశములో ప్రజల కు పూర్తి హక్కులు కల్పించిన మహా దాశనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు.భారతీయులకు అత్యంత పవిత్రమైన గ్రంధం భారత రాజ్యాంగమని తెలిపారు.ఈ సువిశాల భారత దేశంలో ఎన్నో కులాలు ఎన్నో మతాలు ఎన్నో సంస్కృతులు అంబేద్కర్ వంటి మహనీయుల ఆదర్శాల నుంచి, ఆకాంక్షల ద్వారా ఊపిరి పోసి రాజ్యాంగం అమలు ద్వారా అందరినీ ఒకే తాటిపై నిలిపిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక పురోగతిని దేశ ప్రజలు ఈ వేళ సగర్వంగా గుర్తు చేసుకుంటున్న శుభవేళఅని అన్నారు...స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు, సమసమాజ నిర్మాణానికి, పేదరిక నిర్మూలనకు పునరంకితమవుదాంమని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు శ్రమించి కుల మత వర్గ భేదం లేకుండా భారతీయులు అందరకి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంగా జీవించేలా భారత రాజ్యాంగం 1950 జనవరి 26 వ తేదిన అమలులోకి తెచ్చి 75వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా స్వేచ్ఛగా జరుపుకో కలుగుతున్నామని ఆయన తెలిపారు.

# జిల్లాలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







## – జిల్లా ఎస్పీ కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శానససభ్యులు కూనంనేని సాంబశివరావు చుంచుపల్లిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎస్పి జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు మనమంతా స్వేచ్ఛావాయువులను పీలుస్తూ ఈ రోజు 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని,కావునా వారిని ఎప్పుడూ మనం వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు.వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం పారదర్శకతతో ధనిక, పేద తేడా లేకుండా విధులనునిర్వర్తించాలని, అందరినీ సమానంగా చూసి సమన్వయం అందించి ప్రజల్లో పోలీస్ శాఖకు మంచి పేరు సాధించాలని సూచించారు.తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీసు వ్యవస్థ గా మంచి గుర్తింపు ఉంది దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సాంకేతికతను అలవర్చుకోవాలని తెలిపారు.ప్రతి ఉద్యోగి బాధ్యతతో సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు.

**– జెడ్‌పి కార్యాలయంలో ఘనంగా వేడుకలు**

75 వ గణతంత్ర దినోత్సవము సందర్భముగా జిల్లా ప్రజా పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయంలో ముఖ్య కార్యనిర్వాహణాధికారి యం.విద్యాలత, చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

– బీఎస్పీ అధ్వర్యంలో వేడుకలు

భారత రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలుపర్చడమే బీఎస్పీ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ అన్నారు.75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద,గాజులరాజంబస్తీ,మధురబస్తీ తదితర ప్రాంతాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి,జెండా ఆవిష్కరణ చేశారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సకల జనులను ప్రాథమిక హక్కులు,ఆదేశిక సూత్రాలతో పాటు అందరూ సమానమే అని18 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా వచ్చిందని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలన్నారు. గాజులరాజం బస్తీ నుండి బీఎస్పీ కార్యాలయం వరకు అంబేద్కర్ చిత్రపటంతో ప్రదర్శన నిర్వహించారు.

**– టిబిజికెఎస్ ఆధ్వర్యంలో వేడుకలు**

75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రామవరం 6వ వార్డులో, టిబిజికెఎస్ ఆఫీస్‌లో టిబిజికెఎస్ 11 మెన్











కమిటీ సభ్యులు కాపుకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**– బిజెపి జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు**

బిజెపి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కేవి.రంగాకిరణ్ జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ భారత రాజ్యాంగాన్ని నిర్మించుకొని దానిని 1950 జనవరి 26 నుండి అమలు చేసుకోవడం జరిగిందని, ఆరోజు నుండి దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.

– వాసవి క్లబ్ ఆధ్వర్యంలో

వాసవిక్లబ్ కొత్తగూడెం, వాసవి క్లబ్ వనిత విజయం కొత్తగూడెం క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవాని చిన్న బజార్‌లోని శ్రీ లలితా జ్యువెలరీ షాప్ ఎదురుగా ఘనంగా నిర్వహించి జాతయ పతాకాన్ని ఆవిష్కరించారు.

– కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు

బుడిదిగడ్డ బస్తి రెండోవార్డ్‌లోని 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతోటిపాల్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక నాయకులకి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సోదరునికి ధన్యవాదాలు తెలియజేస్తూ మన జాతీయ నాయకులు స్వతంత్రం తెచ్చుకోవడానికి త్యాగం చేసిన మహా నాయకులు, ముఖ్య నాయకులు మహాత్మాగాంధీ జవహర్లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులు ప్రాణ త్యాగం చేసి స్వతంత్రం తెచ్చుకోవడం జరిగినది. మనందరికీ స్వేచ్ఛ సమానత్వం ఉండాలని కోరుకున్నారు. దేశభక్తి స్ఫూర్తి తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ తరుణంలో అందరం కూడా జాతీయతను








పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు.

– 22వ వార్డు లో మువ్వన్నెల జెండా రెప రెపలు

75 భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక సఫాయి బస్తీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలువార్డు ప్రజలు చిన్నారులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రదానోపాధ్యాయులు బలువూరి ఏసుపాదం ముఖ్య అతిదిగా హాజరయి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసుపాదం మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన అమల్లోకి రావడంతో ఇక అప్పటి నుంచి ఏటా గణతంత్ర దినోత్సవంను జరుపుకుంటున్నాం. ఇది భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు మరియు స్వతంత్ర గణతంత్ర రాజ్యంగా భారతదేశం యొక్క ఉనికిని ధృవీకరించిందని అన్నారు.

**– కోర్టులో రెపరెపలాడుతున్న మువ్వన్నెల జెండా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు భవన సముదాయంలో 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జెండా ఎగురవేశారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

– ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ నందు 75 వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు ఐఎన్టియుసి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిథిగా ఐఎన్‌టిసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు, కొత్తగూడెం ఏరియా ఉద్యోగులు, కాలనీవాసులు మహిళా మణులు పాల్గొన్నారు, రజాక్ మాట్లాడుతూ పండుగ వాతావరణం వలే ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో ఆనందంగా ఉందని, ఈరోజు స్వాతంత్ర భారతదేశ స్ఫూర్తిని గణతంత్ర దినోత్సవం గుర్తుంచుకుంటుందని, భారతదేశ గొప్ప సాంప్రదాయం, సాంస్కృతిక వారసత్వం, దేశ పురోగతి, విజయ అవకాశాలు అందరికి రావాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఈ కార్యక్రమాంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# వ్యాపారులు, వినియోగదారులకు సౌకర్యంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్

**– పెండింగ్ నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి**
**–ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– చిరువ్యాపారులకు, వినియోగదారులకు సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలు జరుగుతున్నాయని, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. పట్టణంలోని రైతుబజార్లో నిర్మాణం పూర్తి చేసుకున్న మార్కెట్ సముదాయాన్ని ప్రారంభించి వ్యాపారులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ రోడ్ల వెంట, చెట్ల క్రింద, తాత్కాలిక షెడ్లలో వ్యాపారాలు చేసుకున్న ఇబ్బందులు పడుతున్న చిరువ్యాపారులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాలు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. మిగిలిన సముదాయాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిర్మాణం పూర్తై అందుబాటులోకి వచ్చిన సముదాయంలో విద్యుత్, త్రాగునీటి కొరత లేకుండా అధికారులు చొరవ



తీసుకోవాలని, క్రమంతప్పకుండా పారిశుధ్యం చేపట్టాలని అధికారులకు సూచించారు. షెడ్డు కేటాయింపులో ఏ వ్యాపారికి అన్యాయం జరగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. స్నేహపూర్వక వ్యాపారం కొనసాగించాలని, సమిష్టి నిర్ణయాలతో వ్యాపారాభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏఐటియుసి అనుబంధ చిరు వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూనంనేని ఆవిష్కరించి వ్యాపారులకు శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ రఘు, టిపివో ప్రభాకర్, డీఈ రవి, ఏఈ రాము, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు గెద్దాడు నగేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వ్యాపారులు టిఎల్ఎన్, అంజద్, రహమాన్, ఆసీఫ్, కుమార్, చందర్, శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, ఎస్.కె.ఫహీమ్, కె.రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలోని డిసిసి కార్యాలయంలో కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ బ్రిడిచర్ల సంఖ్యలను వదిలించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారతదేశం రంగాన్ని అమలులోకి తెచ్చుకున్న చారిత్రక రోజు గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోతుకూరి ధర్మారావు, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కొత్తూరు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, జిల్లా మహిళా నాయకురాలు షబానా, కాంగ్రెస్ నాయకులు షకీల్, సంగు యాలద్రి, గాండ్ల సురేష్, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నియంత పాలనకు చరమగీతం పాడుదాం

**– రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై మోటార్ సైకిల్ ర్యాలీ**
**– సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్త పిలుపు**

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 26వ తేదీన జిల్లా కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రేపాకుల శ్రీనివాస్ యలమంచిలి వంశీ ఎస్కే ఉమర్ లంజపల్లి విశ్వనాథం జాటోత్ కృష్ణ బుర్ర వెంకన్న దసురు శుక్రవారం మార్కెట్ యార్డ్ లో జరిగిన సభకు అద్యక్షత వహించడం జరిగింది. ఎస్కేఎం దేశ వ్యాప్త పిలుపులో భాగంగా ఈ సభనుద్దేశించి రైతు సంఘాల ఎస్కేం నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కాసాని ఐలయ్య కందగట్ల సురేందర్ మచ్చ వెంకటేశ్వర్లు అమర్లపూడి రాము బానోతు ఊక్లా, ఎస్కేం రైతు సంఘానికి మద్దతుగా కార్మిక సంఘం నాయకులు ఏజే రమేష్ నరాటి ప్రసాద్ గౌని నాగేశ్వరరావు జడ సీతారామయ్య యాకూబ్ షావాలి వారు పాల్గొని మాట్లాడుతూ రైతులకు స్వామి నాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి యాభై శాతం కలిపి మద్దతు ధరలు చట్టం చేయాలి.పేద మద్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలి,60ఏళ్ళు పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలి, కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రి వర్గం నుండి తొలగించాలి, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువుల ను అందించాలని,2006 అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కొత్తగూడెం విద్యానగర్ బైపాస్ రోడ్డు నుంచి లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ మార్కెట్ వరకు మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు, రైతులు, వ్యవసాయ కార్మికులు,కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేసిన శ్రేణులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు, ప్రధానంగా ఫిబ్రవరి 16న జరిగే జాతీయ గ్రామీణ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కేఎం జిల్లా రాష్ట్ర నాయకులు అన్నవరపు సత్యనారాయణ తుపాకుల నాగేశ్వరరావు లిక్కి బాలరాజు భూక్య రమేష్ దొడ్డ రవికుమార్ కే సత్య జాటోత్ కృష్ణ స్వర్ణపాక నాగేశ్వరరావు కల్లూరి కిషోర్ ఎట్టి నరసింహారావు నిమ్మల రాంబాబు మోతుకూరి మల్లికార్జునరావు నరసింహారావు యాస నరేష్ కుంజా కృష్ణ భానోత్ ధర్మ సతీష్ ఈర్ల రమేష్ వినోద డి వీరన్న బాలకృష్ణ మెస్ గోపాలు పాపారావు నుపా భాస్కర్ ప్రణయ్ భూక్య కిషన్ నాజర్ చలపతిరావు పూణెం రంగయ్య ఆజాద్ గూగులోత్ రామచందర్ కల్తి వెంకటేశ్వర్లు రామ్సింగ్ ఏదులాపురం గోపాలరావు రామస్వామి వాంకుడోత్ శ్రీను గోనేల రమేష్ మారుతీరావు ఆదినారాయణ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఐఎన్టియుసి కేంద్ర నాయకుని దిష్టిబొమ్మ దహనం

**– యూనియన్‌లో పదవులు ఇచ్చే అర్హత లేని నాయకుడు**
**– లెటర్ ప్యాడ్, వాట్సప్‌తో పదవులు చెల్లవు**
**– సభ్యత్వం లేని వ్యక్తిని నాయకుని ఎలాచేస్తారు**
**– ఆగ్రహం వ్యక్తం చేసిన యూనియన్ నాయకులు కార్యకర్తలు**
**– కార్యకర్తలను సంముదయించిన వైస్‌ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీ**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఆఫీస్ వద్ద ఐఎన్టియుసి కార్యకర్తలు శుక్రవారం కేంద్ర నాయకుడు సెక్రెటరీ జనరల్ జనప్రసాద్ దిష్టిబొమ్మని దాహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ..యూనియన్ గెలిసి నెల రోజులు పూర్తి అయింది. కొత్తగా కార్పొరేట్, ఏరియాలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని పదవులు కేటాయించాల్సింది.ఉండగా, తాజాగా గురువారం యూనియన్‌లో గతంలో ఉన్న పదవులు అన్ని రద్దు చేస్తున్నట్లుగా సెక్రెటరీ జనరల్ బి.జనక ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేసి, తక్షణమే ఇక్కడున్న నాయకులను ఎవరిని కూడా సంప్రదించకుండా తనకు ఇష్టం వచ్చిన వారికి తాయిలాలకు అమ్ముడుపోయి, అసలు సెక్రటరీ జనరల్ అనే పదవి అనేది ఉండదు.ఏదో యూనియన్లో ఒక పదవి వాళ్లు సొంతంగా ఇచ్చారు. దాన్ని ఆసరా చేసుకుని చలామణి అవుతూ. యూనియన్ కష్ట కాలంలో పట్టించుకోకుండా, ఆఖరికి మొన్నజరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కనీసం ప్రచారానికి కూడా రాకుండా, ఎన్నికల మెటీరియల్ ఖర్చు కూడా ఫండ్ ఇవ్వకుండా, సొంత ఖర్చులతో యూనియన్ ని నాలుగు ఏరియాలలో గెలిపించుకున్నాక, గెలిచాక కార్మికులని కలవడానికి కూడా రాని నాయకుడు. రేపు ఎలక్షన్ అనగా అంతకు ముందు రోజు టీబీజీకేస్ నుంచి వచ్చి యూనియన్లో చేరుతామని కండువా మాత్రమే కప్పుకొని, యూనియన్ సభ్యత్వం కూడా లేని వ్యక్తులకు యూనియన్ పగ్గాలు ఎలా ఇస్తారని యూనియన్ కార్యకర్తలు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కమిటీలు వేసి అందరి ఆమోదంతోనే నాయకులు ఎన్నుకోవాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.



# కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్‌గా రజాక్

**– శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టియుసి నాయకులు**



చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) – కొత్తగూడెం ఏరియాకు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ గా ఎం.డి రజాక్ నియామకం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సిఆర్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఐ ఎన్టియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో రజాక్ నియామకానికి సహకరించిన ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రెసిడెంట్ డా:జి.సంజీవరెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది లకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో ఐఎన్టియుసి బలోపేతానికి, కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు గోపు కుమార్‌స్వామి, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, కే. నటరాజ్, శనగరపు కుమార్, మోహన్ రెడ్డి, సకినాల సమ్మయ్య, డి.శంకర్ బాబు, రంగినేని వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్, రాధాకృష్ణ, క్రాంతికుమార్, మిత్రులు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటిపిఎస్ -5, 6 దశలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచలోని కేటిపిఎస్ -5, 6 దశలలో పరిపాలనా భవనం లో భారత 75 వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించటం జరిగినది.కేటిపిఎస్-5,6 దశల చీఫ్ ఇంజనీర్. ఎం. ప్రభాకర్ రావు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ ఈ లు సర్వశ్రీ, వి. వెంకటేశ్వర్లు, టి .సత్యనారయణ, జి .వి. ధర్మారావు, పి. కృష్ణ, డీవై సిసిఏ పి రామా రావు, బి.మొక్షవీర్, ఎస్పిఎఫ్ రత్నారావు, ఎఫ్ ఓ యెద్ల. శ్రీనివాస్, పాల్గొనటం జరిగినది. చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి వందన సమర్పణ చేయటం జరిగినది. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ స్వతంత్ర్య సంగ్రామం జరిరిగిన ఆనాటి పరిస్థితులను, భారత రాజ్యాంగ ఆవస్యకటను వివరిస్తూ అమరవీరులను స్మరించుకొని వారికి నివాళులు అర్పించటం జరిగినది. ఎందరో ప్రాణాల త్యాగాలతో జరిగిన సంగ్రామంతో సాధించిన స్వతంత్ర్య భారతాన్ని మనమందరం కలసి ఇంకా ఎంతో కష్టపడి అభివృధి చేయవలసిన భాధ్యత మనపై వున్నదని గుర్తు చేయటం జరిగినది. అలాగే స్వతంత్ర్య భారత ఆవిర్భావం తరువాత భారత దేశం గణనీయమైన అభివృధిని సాధించి ప్రపంచంలో ఎంతో పేరు ఘడించటం జరిగినదని కొనియాడారు. అలాగే మన ఇంజనీర్లు, కార్మికులు ఆర్టిసన్ లు కష్టపడి సంస్థ అభివృధికి పాటుపడాలని ఆకంక్షించారు.అలాగే నేటితరం వారు ఎన్నో అంశాలలో శ్రమించి భారత దేశ అభ్యున్నతిలో పాలుపంచుకొనటమే అమరవీరులకు ఇచ్చే ఘన నివాళి అని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రంలో కేటిపిఎస్ 5, 6 దశల ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిసన్లు , మహిళా ఉద్యోగులు, అకౌంట్స్, ఎస్‌పిఎఫ్ స్టాఫ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గవర్నమెంట్ ఐటిఐ లో క్రీడాపోటీలు



–లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం ఆధ్వర్యంలో మెమొంటోలు అందజేత

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) - 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రుద్రంపూర్ లోని గవర్నమెంట్ ఐటిఐ లో క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం వారి ఆధ్వర్యంలో మెమొంటోలు, సర్టిఫికెట్లు, ఐటిఐ సిబ్బందికి అప్రిషియేషన్ సర్టిఫికెట్లు అందజేసారు. ఐటిఐ ప్రిన్సిపల్ లయన్ గోనెల రమేష్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఐటిఐ లో లేని విధంగా కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ లో విద్యార్థులకు క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ 320ఇ జిల్లా గవర్నర్ లయన్ సిహెచ్ వి శివప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల తమ లక్ష్యం కోసం ఎంతో ఓర్పుతో నేర్పుతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో గవర్నమెంట్ ఐటిఐ లో మరిన్ని సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మిలీనియం క్లబ్ ప్రెసిడెంట్ లయన్ గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య తో పాటు క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం క్లబ్ సేవల పట్ల ఆకర్షితులై జిల్లా గవర్నర్ లయన్ సిహెచ్ వి శివ ప్రసాద్ సమక్షంలో ప్రిన్సిపల్ లయన్ గోనెల రమేష్, వారి సిబ్బంది లయన్ లక్ష్మి శైలజ, లయన్ మహేష్ లయన్స్ క్లబ్ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ సాతులూరి సత్యనారాయణ, రీజియన్ చైర్మన్ గబ్బెట రాజయ్య, సీనియర్ లయన్ లీడర్ గబ్బెట విజయలక్ష్మి క్లబ్ సెక్రటరీ భానోత్ సక్రు పాల్గొన్నారు సిబ్బంది శోభన్, గిరిధర్ పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్, సూర్య (మేజర్ న్యూస్)-**

బూర్గంపహాడ్ మండలం, సారపాక బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సారపాక ప్రధాన సెంటర్ ఆర్చి ప్రక్కన ఉన్నటువంటి బ్రిలియంట్ స్కూల్ ఏరియాలో అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లు నిర్వహిస్తుండగా, ఈ ఏడాది కూడా అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అవుట్ డోర్ ఆటల్లో బ్యాడ్మింటన్ ఆట అనేది తనకు చిన్ననాటి నుండి ఎంతో ఇష్టమని, తాను కూడా ఖాళీ సమయంలో ఈ ఆటను ఆడుతూ ఉండేవాడినని, ఇప్పుడు కూడా ఖాళీ దొరికినప్పుడు అప్పుడప్పుడు ఈ ఆటను ఆడుతూ ఉంటానని తెలియజేశారు. బ్యాడ్మింటన్ ఆట వల్ల శరీరానికి మంచి శక్తిని చేకూర్చడం జరుగుతుందని, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఇలాంటి బ్యాడ్మింటన్ టోర్నమెంట్లలో ఆసక్తి చూపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం బ్యాడ్మింటన్ ఆడి ఆటగాళ్లలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సారపాక మిత్రపక్ష నాయకులు, సారపాక బ్యాడ్మింటన్ అసోసియేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం



సూర్య (మేజర్ న్యూస్)-

పీఎస్ఆర్ లీగ్-1 పేరిట సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతలకు మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ మేరకు శుక్రవారం కూసుమంచి లోని క్యాంప్ ఆఫీస్ లో ప్రథమ బహుమతి రూ.20,116ను నేలకొండపల్లి ఎన్ సీ సీ క్లబ్ వారికి ప్రదానం చేశారు. ద్వితీయ బహుమతి రూ.15,000లను మంచి గ్రౌండ్ టీం నేస్తం వెల్ఫేర్ సొసైటీ వారికి, తృతీయ బహుమతిగా రూ.5000 చొప్పున సంయుక్త జట్లుగా గైగోళ్ల పల్లి, చెరువు మాదారం జట్లకు, నాలుగో బహుమతిని ఎర్రగడ్డ తండా జట్టుకు అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మూడు మండలాల స్థాయిలో టోర్నీని విజయవంతం చేసిన నిర్వాహకులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, తిరుమలాయపాలెం ఎంపీపీ బోడా మంగీలాల్, కాంగ్రెస్ నాయకులు కలీం, పెంద్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఐ డి ఓ సి కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**-మెమొంటోళ్లను ప్రశంసా పత్రాలను అందజేసిన కలెక్టర్**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ఐ డి ఓ సి కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ సాంస్కృతి కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. అనంతరం వారికి మెమొంటోళ్లను ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్, భద్రాచలం ఏఎస్పి పంకజ్ పరితోష్, అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డిఆర్ఓ రవీంద్రనాథ్, కలెక్టరేట్ ఏవో గన్యా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

